
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



# ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం 9-2-2026 పేజీ :16

## ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణే లక్ష్యం

- ఎన్నికల నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ జరుగుతుంది
- ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దు
- మద్యం, డబ్బు, బహుమతులపై సమాచారం ఉంటే డయల్ 100కు తెలియజేయండి
- సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- ఆదిలాబాద్ లో భారీ ఫ్లాగ్ మార్చ్





12




08

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు

మంచిర్యాల, 8, ఫిబ్రవరి (ప్రజాజ్యోతి):

“ మొదటిసారిగా ఏర్పాటైన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం నేటి సాయంత్రం తో ముగియనుండటంతో, ఇప్పుడు రాజకీయ వాతావరణం మొత్తం ఫలితాల అంచనాల వైపు మళ్లింది. 60 డివిజన్లలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్,టిఆర్పి,బిఎస్పి తో పాటు చిన్న పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉండగా, ఈ ఎన్నికలు కేవలం స్థానిక పాలనకే పరిమితం కాకుండా రాష్ట్ర రాజకీయాలకు సూచికగా మారాయి.

నేటి తో ప్రచారానికి తెర...

గెలుపు పటంపై ఎవరి గీత బలంగా ఉంది?

### పరంపర కర్రల దుకాణాల ముసుగులో
# మద్యం వ్యాపారం



- కర్రల దుకాణాలే మద్యం కేంద్రాలా? వాంకిడిలో చట్టం కాగితాలకే పరిమితం
- అనుమతి లేని మద్యం విక్రయాలు యథేచ్ఛ – ఎక్సైజ్ అధికారుల మౌనం ఎందుకు?
- వాంకిడిలో అక్రమ మద్యం వ్యాపారం విస్తృతి
- ప్రజా రహదారులపై మద్యం సేవనం శాంతిభద్రతలకు ముప్పు
- తెలిసినా చూసీచూడనట్టు? అక్రమ మద్యం విక్రయాలపై అధికారుల నిర్లక్ష్యం
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు ఎక్కడ? వాంకిడిలో చట్టంపై అనుమానాలు
- మద్యం మత్తులో మండల కేంద్రం ప్రజల భద్రత ప్రశ్నార్థకం
- ఎక్సైజ్ శాఖ నిద్రలోనా? వాంకిడిలో అక్రమ మద్యం విక్రయాల వెల్లువ

07

# పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**




**మంచిర్యాల, 8, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరుగనున్న పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఆదివారం మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ., ఎ.పి.ఓ. లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 8కమిషనర్ అన్వేష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని , ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశం తెలిసి ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ గోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు. ఇతరులకు బదులుగా ఓటు వేయడం, ఒకటికి మించి ఓటు వేయడం జరుగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని, పోలింగ్ ముగిసిన తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలపై శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్, ఫ్యాన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ రోజున ఓటింగ్ సంబంధిత ప్రతి నమూనాను పూర్తిగా నింపాలని, పోలింగ్ నిర్వహణ ప్రక్రియలో పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. 11వ తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, 12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు సమతా సైనిక్ దళ్ పిలుపు

**ప్రజ్ఞ శీల్ కరుణ విజ్ఞానించు! ఉద్యమించు!! వ్యవస్థీకరించు!!!**



**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్ట్ ఫిబ్రవరి 8:** బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధన, భారత రాజ్యాంగ పరిరక్షణ, సమానత్వం లక్ష్యంగా సమతా సైనిక్ దళ్ ఉద్యమాన్ని గ్రామస్థాయి వరకు విస్తరించేందుకు పిలుపునిచ్చింది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఆదివారం నిర్వహించిన సమతా సైనిక్ దళ్ వారాంతపు పరేడ్‌లో నాయకులు ఈ సందేశాన్ని గట్టిగా వినిపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బంతే భరద్వాజ్ మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణ, జాతీయ ప్రయోజనం, సామాజిక విప్లవం, సమానత్వం కోసం సమతా సైనిక్ దళ్‌లోని ప్రతి సైనికుడు అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గ్రామంలో సమతా సైనిక్ దళ్ శాఖలు ఏర్పడి, ప్రతి ఇంట్లో ఒక సైనికుడు ఉండే విధంగా ఉద్యమం బలపడాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ వారాంతపు పరేడ్‌లో పాల్గొన్న సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు మార్షల్ దుర్గం సందీప్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు బాబాసాహెబ్ ఆశయాల సాధనతోనే ముడిపడి ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే యువత ముందుకు రావాల్సిన అవసరం ఉందని, అందుకోసం సమతా సైనిక్ దళ్‌లో చేరి క్రమశిక్షణతో ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆదివారం ఉదయం 7 గంటలకు జేత్వాన్ బుద్ధ విహార్‌లో వారాంతపు పరేడ్ నిర్వహించ బడుతుందని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ కొమురం భీం జిల్లా ఆర్గనైజర్ ఉప్రె రోషన్, మార్షల్స్ సుశీల్ డోంగ్రే, లక్ష్మి, రాజేశ్వరి, స్వాగత్, సాజన్ ఉప్రె తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పరేడ్ సందర్భంగా రాజ్యాంగ విలువలు, సామాజిక సమానత్వంపై అవగాహన కల్పించే సందేశాలు ప్రసారం అయ్యాయి. సమాజంలో చైతన్యం పెంపొందించి, అంబేద్కర్ ఆశయాలను కార్యరూపంలోకి తీసుకురావడమే లక్ష్యంగా సమతా సైనిక్ దళ్ ముందుకు సాగుతోందని నాయకులు స్పష్టం చేశారు.

# ఎస్సి కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ నాగరి ప్రీతంకి ఆసిఫాబాద్ లో ఘన సన్మానం

**ఆసిఫాబాద్ టౌన్ , ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి:** తెలంగాణ ఎస్సి కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ నాగరిగారి ప్రీతం ను ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రసాద్ అన్న క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంలో ఆసిఫాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాసదే చరణ్ చునర్కర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి రఫీక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాథోడ్ శేషరావు, యూత్ అధ్యక్షుడు వినోద్ పాలుగోంరు తదితరులు పాల్గొన్నారు. సన్మానం సందర్భంగా, ప్రీతం గారు మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ సభ్యుల మద్దతు నా కార్యాచరణకు ప్రేరణగా నిలుస్తుంది. వారి మద్దతు పెంచేందుకు, పార్టీ నేతృత్వానికి సహకరించి, మరింత కృషి చేస్తానని" చెప్పారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య మంచి సమన్వయాన్ని ప్రతిబింబించింది, అలాగే ప్రీతం గారు పార్టీ విజయానికి తనవంతు భాగస్వామిగా తన కృషిని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.





# కారు గుర్తుకు ఓటు వేయండి: ఆసిఫాబాద్ ప్రజలకు కోవ లక్ష్మీ పిలుపు

**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 8 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ మునిసిపల్ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే కోవ లక్ష్మీ విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 6వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి చిలువేరు వెంకన్న, 7వ వార్డు అభ్యర్థి తణుకు భార్గవి, 17వ వార్డు అభ్యర్థి యండీ అహ్మద్‌లకు మద్దతుగా స్థానికులను ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మీ మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీనే సరైన ఎంపిక అని స్పష్టం చేశారు. ఆసిఫాబాద్ పట్టణం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవనీయులు కేసీఆర్‌కు ఇది గొప్ప బహుమతిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శివకుమార్ భిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 43వ డివిజన్‌లో కాంగ్రెస్ మహిళా అభ్యర్థి చిలువేరు జ్యోతి శ్రీనివాస్ జోరుగా ఎన్నికల ప్రచారం

**మంచిర్యాల, 8, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 43వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న మహిళా అభ్యర్థి చిలువేరు జ్యోతి శ్రీనివాస్ ఆదివారం తన ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి డివిజన్ అంతటా విస్తృతంగా పర్యటిస్తూ గడపగడపకు వెళ్లి ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను కార్పొరేటర్‌గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలులో ఉన్న నేపథ్యంలో, ప్రభుత్వం ద్వారా రావాల్సిన అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు. అలాగే డివిజన్‌లో ఉన్న మౌలిక వసతుల సమస్యలు, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తానని తెలిపారు.దమంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు, మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు ఆశీస్సులతో తనకు ఈ అవకాశం లభించిందని పేర్కొన్నారు. "అధికార పార్టీకి ఓటేద్దాండ అభివృద్ధి బాట పట్టేద్దాం" అనే నినాదంతో ప్రజల ముందుకు వెళ్లి ఓట్లు అడుగుతున్నట్లు తెలిపారు. తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకే వేసి తనను గెలిపించాలని, ఆశీర్వదించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రజల శ్రేయసే తన ధ్యేయమని, డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. ప్రజల నుంచి అనూహ్యమైన సానుకూల స్పందన లభిస్తున్నదని, ఈ డివిజన్‌లో తన గెలుపు ఖాయమని చిలువేరు జ్యోతి శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు.



# తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉద్యోగ సంక్షేమం చాటడానికి కృషి చేస్తుంది



టీఎన్జీవోస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి

మంచిర్యాల, 8, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉద్యోగ సంక్షేమం చాటడానికి కృషి చేస్తుందని తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ కార్యాచరణ సమితి టి -జాక్ ,టీఎన్జీవోస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం అన్నారు తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా 2026 క్యాలెండర్ ను ముఖ్యఅతిథిగా గడియారం శ్రీహరి అలాగే పొన్న మల్లయ్య తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుల సమక్షంలో ఆఇవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉద్యోగ సంక్షేమం చాటడానికి కృషి చేస్తుందని టి -జాక్ మంచిర్యాల జిల్లా తరఫున తెలంగాణ పద్మశాలి ఉద్యమ సంఘం సభ్యులందరికీ అభినందనలు తెలిపారు తదుపరి జిల్లా అధ్యక్షులు తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పొన్న మల్లయ్య మాట్లాడుతూ, అన్ని శాఖల్లో పని చేస్తున్న పద్మశాలి ఉద్యోగులందరూ పరస్పర సహాయ సహకారాలు అందించుకుంటూ సమన్వయంగా సంఘం బలోపేతానికి కృషి చేయాలని పద్మశాలి పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడానికి పద్మశాలి ఉద్యోగులు తమ వంతు తోడ్పాటు అందించాలని కోరారు. పద్మశాలి మ్యారేజ్ బ్యూరో ప్రతి ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వరంగల్, హైదరాబాద్, నల్గొండ, కరీంనగర్, పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాలలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పెళ్లి సంబంధాలు కావలసినవారు సంప్రదించవచ్చన్నారు. అనంతరం గ్రూప్ 2,4లలో ఉద్యోగాలు పొందిన సాయికిరణ్ జే టి ఓ , లికిత్ ఎ ఈ ఈ , భోగ రాజేశ్వర్ జూనియర్ అసిస్టెంట్ జె.గణేష్ జూనియర్ అసిస్టెంట్ జి.దినేష్ జూనియర్ అసిస్టెంట్ అభ్యర్థులకు అలాగే పద్మశాలి సంఘం మంచిర్యాల జిల్లాలో ఖాళీగా ఉన్న స్థానాలలో నూతనంగా ఎన్నుకోబడిన గుండేటి అరుణ, సిహెచ్ వాసుదేవ్, సి ఎచ్ .వెంకటేశం బేతు కళావతి, గాదర్ల కిరణ్మయి, గుండేటి సుధీర్ నల్ల కావ్య, సిరిపురం రవీందర్, దాసరి జ్యోతి ల ను శాలువాలతో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో శ్రీమతి గుండేటి అరుణ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం తెలంగాణ పద్మశాలి సంఘం శ్రీ గుండేటి యోగేశ్వర్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత తెలంగాణ వాల్టా అక్ట్ మెంబర్ గుండేటి నాందేవ్ అధ్యక్షులు మంచిర్యాల జిల్లా వైద్య ఉద్యోగుల ఐక్యవేదిక నడిమెట్ల సత్యనారాయణ తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి భోగ సురేందర్ టి ఎన్ జి ఓ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు రాంకుమార్.తిరుపతి బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ మంచిర్యాల జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను సాధించడంలో టీఎన్జీవో కేంద్ర సంఘం ముందు వరుసలో ఉంటుంది

తొందరలోనే ముఖ్యమంత్రితో సమస్యలపై చర్చలు

టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు, అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షులు మారం జగదీశ్వర్

మంచిర్యాల, 8, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను సాధించడంలో టీఎన్జీవో కేంద్ర సంఘం ముందు వరుసలో ఉంటుందని అలాగే తొందరలోనే ముఖ్యమంత్రి తో సమస్యలపై చర్చించడం జరుగుతుందని టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు, అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షులు మారం జగదీశ్వర్ తెలిపారు. టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు, అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆదివారం మంచిర్యాల జిల్లాకు మొదటి సారి విచ్చేసిన సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సమస్యలను రాష్ట్ర అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సన్మాన కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్,



ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాంకుమార్, తిరుపతి, అంజయ్య, కేజియా రాణి, పద్మ, లత,నరేందర్, శ్రీధర్, రాజు,సంయుక్త కార్యదర్శులు సునీత, ప్రభు, సురేందర్, రోశయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్ పబ్లిసిటీ సెక్రటరీ యూసుఫ్, మంచిర్యాల యూనిట్ కార్యదర్శి అజయ్, ప్రశాంత్, లక్షెట్టిపేట యూనిట్ అధ్యక్షులు గొల్ల శ్రీనివాస్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్ ,చెన్నూరు యూనిట్ అధ్యక్షులు అభిషేక్, కన్నెపల్లి యూనిట్ అధ్యక్షులు పద్మనాభం, జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మజ, రాజేందర్,కుమార్, మోసిన్, ప్రణవా నందు, సరిత తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల లోదొరల రాజ్యం పోవాలి బహుజన రాజ్యం రావాలి

బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం

ఎన్నికల్లో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ ,బీజేపీ పార్టీ లను ఓడించి, బీఎస్పీ అభ్యర్థులను గెలిపించండి

మంచిర్యాల, 8, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ ,బీజేపీ పార్టీ లను ఓడించి, బీఎస్పీ అభ్యర్థులను గెలిపించాలని, మంచిర్యాల లోదొరల రాజ్యం పోవాలని, బహుజన రాజ్యం రావాలని బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం తెలిపారు . మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆదివారం 4,5 డివిజన్ లలో కాదసి భాగ్యలక్ష్మి, శెట్టి ప్రవళిక ల తరుపున ఎన్నికల ప్రచార ర్యాలీ లో పాల్గొని అనంతరం జరిగిన బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మంచిర్యాల గడ్డ మీద దొరల రాజ్యం ని ఓడించి బహుజన రాజ్యం సాధించాలని బీఎస్పీ స్టేట్ కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. నేడు మంచిర్యాల లో దొరల పాలన వల్లనే బహుజనుల బ్రతుకులు మారలేవన్నారు. మనకు మంచి బంగారు బవిష్యత్ ఉండాలంటే, రాజ్యాంగం రక్షించబడాలి అంటే బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఒటర్లను కోరారు ఈ ప్రచార సభ లో జోన్ ఇంచార్జ్ కాదసి రవీందర్ జిల్లా ఇంచార్జ్ నాగుల కిరణ్ బాను జిల్లా అధ్యక్షులు ముల్కల రాజేంద్ర ప్రసాద్ లు పాల్గొన్నారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి బిజెపి పార్టీ కట్టుబడి ఉన్నది

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

మంచిర్యాల, 8, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి బిజెపి పార్టీ కట్టుబడి ఉన్నదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి హామీ ఇచ్చారు .ఎన్నకల్లో భాగంగా మంచిర్యాల కార్పొరేషన్ లోని 29వ డివిజన్ అభ్యర్థి పొన్నవేని సదయ్య, 3వ డిజిజన్ అభ్యర్థి బరపాటి సుమలత మారుతి, 23వ డివిజన్ అభ్యర్థి రౌతు వెంకటేశం, 1వ డివిజన్ అభ్యర్థి బల్లపల్లి పద్మ ,22వ డివిజన్ అభ్యర్థి దాసరి పద్మ- కనకయ్య ,50వ డివిజన్ అభ్యర్థి ఉషేకమల్ల మంజుల-రాజేంద్ర ప్రసాద్ లు నిర్వహించిన సభలో ఎన్నికల ప్రచారంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పాల్గొని బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీ గెలిపించాలని ఓటర్లను కోరారు . అదేవిధంగా రఘునాథ్ మాట్లాడుతూ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ను స్మార్ట్ సిటీగా చేయాలంటే బీజేపీ తోనే సాధ్యం కాబట్టి రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మరోసారి కోరారు . ఈ ప్రచార సభలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు కూడా పాల్గొన్నారు .



# మున్సిపల్ , కార్పొరేషన్ ఎన్నికలలో బీసీలను గెలిపించాలి



**మంచిర్యాల, 8, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన ఆదివారం శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నెల 11న జరగనున్న జిల్లా లోని చెన్నూరు , లక్షట్టిపెట్ , బెల్లంపల్లి , క్యాతనపల్లి మున్సిపాల్టీలలో అలాగే నూతనంగా ఏర్పడిన మంచిర్యాల కార్పొరేషన్ లలో జరగనున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న పద్మశాలి , వెనక బడిన తరగతులైన బీసీ లను రాజకీయ పార్టీలకు అతీతంగా అత్యధిక మెజారిటీ తో గెలిపించుకొని మంచిర్యాల జిల్లా లో మన బీసీ ల ఐక్యమత్యాన్ని మన సత్తా ను చాటాలని సమావేశంలో విజ్ఞప్తి చేశారు. జనరల్ వార్డు లో కూడా పోటీ చేస్తున్న మన బీసీ అభ్యర్థులను , మన సోదర సామాజిక వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ లను కలుపుకొని కౌన్సిలర్ గా, కార్పొరేటర్ లుగా గెలుపు కోసం కృషి చేయాలన్నారు. జరగబోయే ఈ కార్పొరేషన్ , మున్సిపల్ ఎన్నికలలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటేనే భవిష్యత్తులో జరిగేక ఎంపిటిసి ,జడ్ పిటిసి ఎన్నికల్లో కూడా మన బీసీల డంకా మోగించవచ్చని, 2029 లో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మన బీసీ బిడ్డ ను ఎంఎల్ఏ గా నిలబెట్టి గెలిపించి అసెంబ్లీకి పంపే వరకు జిల్లా లోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సోదరులందరూ మున్సిపాలిటీ ఎన్నికలను ప్రామాణికంగా తీసుకొని వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు విశ్రమించకూడదన్నారు. ఈ సమావేశం లో గజెల్లి వెంకటయ్య అధ్యక్షుడు శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, మంచిర్యాల జిల్లా బీసీ సంఘాల నాయకుడు, పద్మశాలి బీసి సంఘాల నాయకులు రుక్మ రావు, అడిచర్ల రాజేశం, నల్ల రవి, జి సాంబశివ రావు, దుప్ప సత్యనారాయణ, ఒడ్నాల శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

# రోజూ అదే దారి రోజూ అదే భయం

- వాంకిడి మండలంలో అధ్వానంగా మారిన గ్రామీణ రహదారులు
- గుంతల పాలైన రోడ్లుడ ఇబ్బందుల్లో ప్రయాణికులు
- కంకర తేలిన రోడ్లుడ ప్రమాదాలకు ఆహ్వానం
- గ్రామీణ రోడ్లకు దిక్కెవరు?
- పాఠశాలకు వెళ్లే పిల్లలకూ తప్పని రోడ్డు బాధ
- వర్షం పడితే మరింత ముప్పుడ వాంకిడి రోడ్ల దుస్థితి





**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని పలు గ్రామాల రహదారులు ప్రస్తుతం ప్రజల జీవితాలకు పెను ముప్పుగా మారాయి. అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, గ్రామీణ ప్రగతి అనే మాటలు కాగితాలకే పరిమితమవుతుండగా, క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం పూర్తిగా విరుద్ధంగా ఉంది. మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు పూర్తిగా ధ్వంసమై, ప్రయాణం అంటేనే భయం కలిగించే స్థితికి చేరుకున్నాయి. ఎక్కడ చూసినా గుంతలు, పగుళ్లు, విరిగిపోయిన రోడ్డు పొరలు, బయటకు తేలిన కంకరతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు ప్రధానమైనవి. కానీ వాంకిడి మండలంలో ఆ ప్రాథమిక అవసరం కూడా దుర్భరంగా మారింది. ఒకప్పుడు మృదువుగా ఉన్న రోడ్లు ఇప్పుడు గోతుల మయంగా మారి, ప్రజల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. ద్విచక్ర వాహనదారుల నుంచి భారీ వాహనాల వరకు అందరూ ఒకే విధంగా ఈ రోడ్లపై ఇబ్బందులు పడుతున్నారు. రోజూ ప్రయాణించాల్సిన ప్రజలకు ఇది శారీరకంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా తీవ్ర ఒత్తిడిని కలిగిస్తోంది. గ్రామాలను కలిపే రహదారులే ప్రమాదాల కేంద్రాలు వాంకిడి మండలంలోని అనేక గ్రామాలను అనుసంధానించే ప్రధాన రహదారులు ప్రస్తుతం ప్రమాదాల కేంద్రాలుగా మారాయి. రోడ్డు మీద ఏర్పడిన లోతైన గుంతలు వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని వాపోతున్నారు. కొన్నిచోట్ల గుంతల పరిమాణం అంతగా ఉండటంతో వాహనాలు పూర్తిగా ఆగిపోవాల్సి వస్తోందని తెలిపారు. వాహనదారులు ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించుకునే ప్రయత్నంలో ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు నిత్యకృత్యంగా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రోడ్డుపై ఉన్న గుంతలను తప్పించేందుకు వాహనాలు పక్కదారి పట్టాల్సి వస్తోంది. దీంతో రహదారి వెడల్పు మరింత తగ్గి, ఎదురెదురుగా వచ్చే వాహనాలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. చిన్నపాటి నిర్లక్ష్యం జరిగినా పెద్ద ప్రమాదం జరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయినా సంబంధిత శాఖలు మాత్రం పరిస్థితిని పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**తేజిగుడా రహదారి మండలంలోనే అత్యంత దయనీయ పరిస్థితి**

మండలంలోని తేజిగుడా రహదారి పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. ఈ రహదారిపై ఎక్కడికక్కడ లోతైన గుంతలు ఏర్పడి వాహనాలు ఒక వైపుకు ఒరిగిపోతున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఈ రహదారిపై ప్రయాణించాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల రోడ్డు పూర్తిగా కుంగిపోయి, వాహనాలు జారిపోతున్నాయి. తేజిగుడా రహదారి మీదుగా రోజూ వందలాది మంది జిల్లా కేంద్రానికి, మండల కేంద్రానికి ప్రయాణిస్తుంటారు. రైతులు తమ వ్యవసాయ పనుల కోసం, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు, ఉద్యోగులు తమ కార్యాలయాలకు చేరుకునేందుకు ఇదే మార్గంగా ఉపయోగిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.



# ఈనెల 12 జరిగే సార్వత్రిక సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయండి

**మంచిర్యాల, 8, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** ఈ నెల 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను సింగరేణి కార్మికులు,కాంట్రాక్ట్ కార్మికులు,ఓబి కార్మికులు కోల్ ట్రాన్స్పోర్ట్ కార్మికులతో పాటు అన్ని విభాగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటియుసి బెల్లంపల్లి రీజియన్ ప్రెసిడెంట్ బోగే ఉపేందర్ ఆదివారం పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు, ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆదివారం ఖైరుగుడా ఓపెన్ కాస్ట్ ఓబీ కాంట్రాక్టర్ (జిఆర్ఎన్ యాజమాన్యం) శ్రీనివాసనాయుడు కు సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేయాలని కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోళ్లను తీసుకువచ్చిందని వాటిని వెంటనే రద్దు చేయాలని, సింగరేణిలో నూతన బొగ్గు బావులను ఓపెన్ తీయాలని,బొగ్గు బ్లాక్ లను సింగరేణికే కేటాయించాలని అన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని,కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి సింగరేణి యాజమాన్యమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ ఓబి కార్మికులను పర్మనెంట్ చేయాలని, సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను రద్దు చేయాలని అన్నారు,కేంద్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఈకరణకు దారులు తెరుస్తూ కార్మికులకు ఉద్యోగ భద్రత,వేతన భద్రత లేకుండా ఈ నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ అమలు చేయ పూనుకున్నారన్నారు . ప్రైవేటీకరణకు అడ్డంకిగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలు మార్చడమే తమ ధ్యేయంగా పెట్టుకున్నారు. ఇప్పటికే దేశంలోని నవరత్నా మినీ రత్న మహారత్న కంపెనీలను ఆదాని అంబానీ జిందాల్ లాంటి కంపెనీలకు కట్టుబెట్టిన కేంద్ర ప్రభుత్వం. కావున ఈ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను ఎలా విధిగా కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియు జిల్లా కౌన్సిల్ సభ్యులు కొయ్యడా సాగర్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్

**మంచిర్యాల, 8, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఆదివారం ఇంటింటి ప్రచారాన్ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ నిర్వహించారు . రాబోయే మంచిర్యాల కార్పొరేషన్ ఎన్నికలను పురస్కరించుకొని 13,20,21,38,49,51,52,55 వ డివిజన్లలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల కారు గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో ఓటర్లను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో డివిజన్లలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అబ్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# సింగరేణిని అప్పుల ఊబిలో ముంచిన బీఆర్ఎస్‌కు నైతిక హక్కు లేదు

- మాజీ మంత్రి హరీశ్ రావు సింగరేణి కార్మికులను తప్పుదోవ పట్టించేలా అబద్ధపు ప్రచారం చేస్తున్నారు
- జనక్ ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ ,ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్



**మంచిర్యాల, 8, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** గత పదేళ్లలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌ను అప్పుల ఊబిలోకి నెట్టిన బీఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదివారం స్పష్టం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోల్ బెల్ట్ ఎన్నికల ప్రచారం లో మాజీ మంత్రి హరీశ్ రావు సింగరేణి కార్మికులను తప్పుదోవ పట్టించేలా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. శ్రీరాంపూర్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం బంధువులకు కాంట్రాక్టులు ఇచ్చిందన్న హరీశ్ రావు ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని తెలిపారు. వాస్తవానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే రాజకీయ సమీపత, బంధుప్రీతి ఆధారంగా సింగరేణిలో టెండర్లు కేటాయించారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కొత్తగూడెంలోని వికె ఓసి ప్రాజెక్టును సోధా కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించారని, ఇదే సంస్థకు వికె ఓసి ×× ప్రాజెక్టును 2023 నవంబరులో 10 శాతం అధిక రేటుతో అప్పగించారని తెలిపారు. అలాగే మందమర్రి కళ్యాణ ఖని ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టును ఎక్స్‌ప్రెస్‌వే అర్ వి ఎస్ ఆర్ జేవీకి కేటాయించారని, ఈ సంస్థ ప్రతిమ గ్రూప్‌కు చెందినదని చెప్పారు. ఆర్ జి ఓసి ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టును సిఎస్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించారని, ఈ సంస్థ డైరెక్టర్ నిశాంత్ రావు మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రావు కుమారుడని, ఆయనకు కేసీఆర్, హరీశ్ రావులతో రాజకీయ, బంధుత్వ సంబంధాలు ఉన్నాయని జనక్ ప్రసాద్ ఆరోపించారు. ఎస్ఆర్పిఓ సి ప్రాజెక్టును హర్షా కన్స్ట్రక్షన్స్‌కు అప్పగించారని, ఈ సంస్థపై అప్పట్లో డబ్బుల లావాదేవీల ఆరోపణలు ఉన్నాయని గుర్తు చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సింగరేణిని తీవ్ర అప్పుల్లోకి నెట్టారని, సంస్థకు చెల్లించాల్సిన 35 వేల కోట్ల బకాయిలపై అప్పట్లో ఎందుకు ప్రశ్నించలేదని హరీశ్ రావును జనక్ ప్రసాద్ నిలదీశారు. ఏఐటియుసి (సిపిఐ )పై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. అధికారంలో ఎవరు ఉంటే వారితో పొత్తు పెట్టుకుని రాజకీయ లాభాలు పొందడమే వారి విధానమని, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో, ఇప్పుడు మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో పొత్తులు పెట్టుకుని కార్మికుల హక్కులను తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. గుర్తింపు సంఘంగా ఉన్నప్పటికీ సింగరేణి కార్మికులకు ఒక్క హక్కు కూడా సాధించలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇచ్చిందని, కోటి ప్రమాద బీమాను అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల అనంతరం సొంత ఇంటి పథకాన్ని కూడా అమలు చేస్తామని చెప్పారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కార్మికులు, ప్రజలను ఆయన కోరారు. శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు ఆధ్వర్యంలో జరగగా, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు ధర్మపురి, సమ్మయ్య, జనరల్ సెక్రటరీలు వికాస్ కుమార్ యాదవ్, రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ స్వామి, సెంట్రల్ నాయకులు తిరుపతి రాజు, మనోజ్, రాపర్తి శ్రీనివాస్, శంకర్ రావు, సత్యనారాయణ, మహేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కోల్ బెల్ట్‌లో విస్తృత ప్రచారం

- ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్



**మంచిర్యాల, 8, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ కోల్ బెల్ట్ వ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీ ప్రాంతాల్లో ఆదివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి కార్మిక వాడల్లో పర్యటించిన జనక్ ప్రసాద్, కార్మికులు , ప్రజలను స్వయంగా కలిసి భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా అన్నారు. టిపిసిసి అలాగే ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి ఆదేశాల మేరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రచారం ద్వారా కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజలకు చేరవేశామని చెప్పారు. శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు తో పాటు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు ధర్మపురి, సమ్మయ్య, జనరల్ సెక్రటరీలు వికాస్ కుమార్ యాదవ్, రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ స్వామి, సెంట్రల్ నాయకులు తిరుపతి రాజు, మనోజ్, రాపర్తి శ్రీనివాస్, శంకర్ రావు, సత్యనారాయణ, మహేష్ ఐఎన్‌టీయూసీనాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేశారు..

# కంటి దానం ద్వారా అంధులకు చూపు అందించవచ్చు

**మంచిర్యాల, 8, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** కంటి దానం ద్వారా అంధులకు చూపు అందించవచ్చని, శరీర దానం వైద్య విద్యకు ఎంతగానో ఉపయోగపడుతుందని, అవయవ దానం ద్వారా మరొకరి జీవితాన్ని రక్షించవచ్చని వక్తలు అన్నారు . కంటి, శరీర, అవయవ దానాల ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జాయింట్ అలయన్స్ కమిటీ ఫర్ ఐ, ఆర్గన్ అండ్ బాడీ డొనేషన్ ప్రమోటర్స్ ఆర్గనైజేషన్ (జేఏసిఐఓబిడిపిఓ ) తెలంగాణ రాష్ట్ర ఆధ్వర్యంలో 12వ జిల్లా స్థాయి సమావేశాను ఆదివారం మంచిర్యాలలో నిర్వహించారు. మంచిర్యాల పట్టణంలోని మున్సిపాలిటీ ఆఫీస్ రోడ్ లక్ష్మీ నారాయణ మందిరం లో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డా. చంద్ర దత్తు, డా. బద్రి నారాయణ, డా. సుగుణాకర్ రెడ్డి ముఖ్య వక్తలుగా పాల్గొని ప్రసంగించారు. వారు కంటి దానం ద్వారా అంధులకు చూపు అందించవచ్చని, శరీర దానం వైద్య విద్యకు ఎంతగానో ఉపయోగపడుతుందని, అవయవ దానం ద్వారా మరొకరి జీవితాన్ని రక్షించవచ్చని వివరించారు. ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి దానం పట్ల సానుకూల దృక్పథం పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నేత్ర దాతలుగా కందె బళేశ్వర్, కందె అమర్ నాథ్, కందె ప్రభులింగంలను నిర్వాహకులు ఘనంగా ప్రశంసించారు. అలాగే శరీర దాతలుగా రావెళ్ల మహేశ్వర రావు రావెళ్ల విమల (దంపతులు), ఈ. మహేందర్ రాజు చేసిన సేవలను కొనియాడారు. వారి త్యాగం సమాజానికి



ఆదర్శంగా నిలుస్తుందని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సామాజిక కార్యకర్త అశోక్ కుమార్ రచయితగా వ్యవహరించగా, గంజి ఈశ్వర లింగం కన్వీనర్‌గా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. శ్రవణ్ కుమార్, నాగేష్ తదితరులు సభ్యులుగా పాల్గొన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌జీఓల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం భోజన ఏర్పాట్లు చేశారు. సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు..

# పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 08(ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల అబ్జర్వర్‌గా నియమితులైన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ఆదివారం ఆసిఫాబాద్ డీసీసీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణ, ప్రచార విధానం, వార్డు స్థాయి సమన్వయం, పార్టీ బలోపేతం అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెబ్బెన మండల ఇంచార్జి అధ్యక్షుడు కిషన్ గౌడ్, నాయకులు సోమశేఖర్,కోట్నాక గణపతి, మర్సుకోల లక్ష్మణ్ సర్పంచ్, మహమ్మద్,అబ్దుల్లా, నారాయణ, పవర్ రవీంద్ర, అడే వసంత్ రావ్, కాంబ్లే దత్త , బాలు, తదితరులు పాల్గొన్నారు.



# మీలో ఒకడిని అభివృద్ధి బాధ్యత నాది!



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 08(ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్‌లో ఎన్నికల మొగిలి సత్యం ప్రచారంలో భాగంగా అధికార కాంగ్రెస్ పార్టీ మరిన్ని మోసపూరిత హామీలను ప్రజలకు తెలిపి వారికి కనువిప్పు కల్గించారు.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా 15వ డివిజన్లో పోటీలో నిలిచిన మొగిలి సత్యం నేడు డివిజన్‌లో నిర్వహించిన ప్రచారంలో తన ప్రత్యర్థి పార్టీల అభ్యర్థుల పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లి గ్రామం మంచిర్యాల కార్పొరేషన్ లో విలీనానికి ముందు వేంపల్లి గ్రామపంచాయతీగా గ్రామంలోని పేదల భూములను ఐటీ హబ్ ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో అతితక్కువ ధరలకు ప్రభుత్వం స్వాధీనం చేసుకుని,భూములు కోల్పోయిన పేద కుటుంబాలకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు.అభివృద్ధి పేరుతో జరిగిన ఈ భూసేకరణలో నిజమైన లబ్ధిదారుల అయినా 15వ డివిజన్ ప్రజానీకం ఘోరంగా మోసపోయారని పేర్కొన్నారు.పేదల జీవితాలతో చెలగాటమాడిన కాంగ్రెస్ పాలకుల తీరును ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని గుర్తుచేశారు.ఇదిలా ఉంటే మాజీ సర్పంచ్‌గా పనిచేసిన వ్యక్తి ప్రస్తుతం బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తూ మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థితో గతంలో ఒకే పార్టీలో కలిసి పనిచేసిన విషయాన్ని గుర్తుచేశారు.పార్టీ టికెట్లు రాకపోవడంతో వ్యక్తిగత అసంతృప్తితో బీజేపీ తరపున పోటీ చేసి,15వ డివిజన్‌లో ప్రజలను మాయ చేసి ఓట్లు చీల్చే కుట్రకు పాల్పడుతున్నారని తీవ్రంగా ఆరోపించారు. ఈతరహా రాజకీయాలు ప్రజలు గమనించి వారిని అసహ్యించుకుంటున్నారని తెలిపారు.15వ డివిజన్ అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడి పోయిందని అభివృద్ధి దిశగా అడుగులు వేయించే బాధ్యత నాది అని ప్రజలకు అభయహస్తం ఇచ్చారు.కొంతమంది బడా వ్యాపారులు15వ డివిజన్లో కార్పొరేటర్‌గా పోటీ చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.కేసీఆర్ కిట్ ద్వారా ప్రసవించిన తల్లులకు రూ.12 వేలు ఆర్థిక సహాయం అందించి,కెసిఆర్ కిట్ తో మహిళలను ఆర్థికంగా ఆదుకున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.అలాగే అనేక సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో భరసా కల్పించామని పేర్కొన్నారు.ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు.విద్యార్థులకు స్కూటీ ఇస్తామని నమ్మించి మోసానికి పాల్పడిందని,మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,కౌలు రైతులకు రైతుబంధు(రైతు భరోసా) అమలు చేస్తామని చిలుక పలుకులు పలికి రైతు సంక్షేమం విస్మరించి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందనిఆరోపించారు.ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన క్షణమే హామీలు గాలికి వదిలేసిందని మొగిలి సత్యం మండిపడ్డారు.ఈనేపథ్యంలో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేయాలని,మోసపూరిత రాజకీయాలను తిప్పికొట్టాలని మొగిలి సత్యం పిలుపునిచ్చారు.ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.15వ డివిజన్ ప్రజలు కార్పొరేషన్ ఎన్నికల్లో ధనానికి కాదు ధర్మానికి కట్టుబడిన వారికి ఓటు వేసి అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజలు బిఆర్ఎస్ పార్టీ గుర్తు (కారు)కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు.

# ప్రజల కోసం పోరాడే పార్టీ సిపిఎం ని గెలిపియండి



**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్**

**వాంకిడి,పీబ్రవరి 8(ప్రజాజ్యోతి,):** గత అనేక సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం పార్టీ నిరంతరంగా పోరాటం చేస్తోందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ అన్నారు. ఆసిఫాబాద్ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలోని అనేక కాలనీల్లో మౌలిక వసతులు పూర్తిగా క్షీణించాయని విమర్శించారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చాలా చోట్ల రోడ్లు దెబ్బతిని వర్షాకాలంలో రాకపోకలు అస్తవ్యస్తంగా మారుతున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని, పాలకులు ప్రజా సమస్యలను విస్మరించారని భూపాల్ విమర్శించారు. మున్సిపల్ పాలన ప్రజల అవసరాలను పట్టించుకోకుండా కేవలం ఎన్నికల సమయంలోనే హామీలు ఇస్తోందన్నారు. తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి ప్రాథమిక సౌకర్యాలు కూడా సక్రమంగా లేవని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సీపీఎం పార్టీ బరిలోకి దిగిందని, ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు సీపీఎం అభ్యర్థులను గెలిపించి తమ సమస్యల పరిష్కారానికి సహకరించాలని భూపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రాజన్న కుషన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ ముంజం ఆనంద్ జిల్లా కమిటీ సభ్యులు గుడిసెల కార్తీక్ గేడం టికానంద్ కోరంగ మాల శ్రీ. రాజేందర్ సిపిఎం పదవ వార్డ్ అభ్యర్థి భారత్ జాడే సిపిఎం నాయకులు కృష్ణమాచారి దుర్గం నిఖిల్ తిరుపతి నైతం రాజు .నితిన్ రవిదస్ జాడే రాందాస్.

# ఖోఖోలో ద్వారక బాలికల జోరు: నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానం



**దండేపల్లి,ఫిబ్రవరి 8 ప్రజాజ్యోతి:** సీఎం కప్ నియోజకవర్గ స్థాయి ఖోఖో పోటీల్లో దండేపల్లి మండలం ద్వారక గ్రామానికి చెందిన బాలికలు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మంచిర్యాలలో నిర్వహించిన ఈ క్రీడల్లో ద్వారక పాఠశాల విద్యార్థినులు ప్రత్యర్థి జట్లపై పైచేయి సాధించి విజేతలుగా నిలిచారు. ఈ విజయంతో వారు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు మండల విద్యాధికారి రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్న నరసయ్య, వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రీతి సంయుక్తంగా వెల్లడించారు.

**ఘనంగా బహుమతి ప్రధానం**

పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థినులకు జిల్లా యువజన అధికారి హనుమంత రెడ్డి చేతుల మీదుగా విజేత కప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే సీఎం కప్ ప్రధాన ఉద్దేశమని, జిల్లా స్థాయిలో కూడా ద్వారక విద్యార్థినులు రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రోజీ వరకుమారి, రవి, శ్రీనివాస్, విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొని విజేతలను అభినందించారు. నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, జిల్లా స్థాయికి ఎంపికైన బాలికలను గ్రామస్తులు, మండల ప్రముఖులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

# కులసంఘాల మాయలో ఓటరు మహాశాయులు!

**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి08(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో మంచిర్యాల కార్పొరేషన్ తో పాటుగా లక్షట్ పేట్ మున్సిపాలిటీ,బెల్లంపల్లి మున్సిపాలిటీ,చెన్నూర్ మున్సిపాలిటీకి ఫిబ్రవరి 11 న జరగబోయే ఎన్నికల్లో ప్రజాస్వామ్య పండుగగా జరగాల్సిన తరుణంలో,కొన్ని కులసంఘాల నాయకుల తంత్రాలతో ఓటరు మరోసారి మోసపోయే ప్రమాదం కనిపిస్తోంది. అభివృద్ధి,పారదర్శక పాలన,ప్రజాసేవ వంటి అంశాలు పక్కన పెట్టి, కులం,వర్గం,వ్యక్తిగత లాభం అనే మూడక్షరాల మంత్రంతో ఓటర్లను మభ్యపెట్టే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి.కులం పేరుతో ఓటు వ్యాపారం“పలానా అభ్యర్థి మన కులం వాడు”,“మన వార్డు అభివృద్ధి అతడితోనే సాధ్యం”,“మన కులానికి కావాల్సిన సౌకర్యాలు అతడే ఇస్తాడు”ఇలాంటి మాటలు ప్రస్తుతం డివిజన్, వార్డులలో వినిపిస్తున్న సాధారణ నినాదాలుగా మారాయి. ఈ మాటలు చెప్తోంది ఎవరు!ప్రజలెన్నుకున్న ప్రతినిధులా,లేక అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసిన నిపుణులా కాదు.స్వప్రయోజనాల కోసం తిరిగే కొందరు కులసంఘాల నాయకులు.అభ్యర్థి తరపున

**వాకల్తా పుచ్చుకునే హక్కు ఎవరిచ్చారు!**

“మా కులం ఓట్లు అన్నీ మీకే పడతాయి” అని అభ్యర్థులకు అభయమిచ్చే ధైర్యం వారికి ఎలా వచ్చింది?వాస్తవానికి ఇది ఓటు దళారితనం తప్ప మరొకటి కాదు. ఓటరు నిర్ణయాన్ని కులం ఖాతాలో వేసి,అభ్యర్థితో లావాదేవీలు నడిపే ప్రమాదకర రాజకీయ సంస్కృతి ఇది.లాభం ఎవరికీ? నష్టం ఎవరికీ?ఈకులసంఘాల నాయకులు అభ్యర్థి గెలిచిన తర్వాత,బోర్డు పదవులు,కాంట్రాక్టులు

**సిఫార్సులు,వ్యక్తిగత లాభాలు అందుకుంటారు.**

కానీ ఓటరు వాడి వీధిలో నీరు లేదు.డ్రైనేజీ సమస్య అలాగే ఉంటుంది.ఉపాధి లేదు.అభివృద్ధి కాగితాలకే పరిమితం.కులం కాదు సామర్థ్యం ముఖ్యం.ఒక అభ్యర్థిని ఎన్నుకోవాల్సింది భవిష్యత్ ప్రణాళికలు చూసికానీ కులం చూసి కాదు.ఈ సత్యాన్ని మరిస్తే,రేపటి రోజున మన పిల్లల భవిష్యత్తే తాకట్టు పడుతుంది.ఓటరా నిద్ర లేవు!ఈఎన్నికలు కేవలం కార్పొరేటర్,కౌన్సిలర్ ఎన్నికలు కాదు.ఇవి మన జీవన ప్రమాణాలపై ప్రభావం చూపే ఎన్నికలు.కులసంఘాల మాయ మాటలకు లోనై ఓటు వేస్తే ప్రజాస్వామ్యం ఓడిపోతుంది.అభివృద్ధి అటకెక్కుతుంది.

# పరంపర కర్రల దుకాణాల ముసుగులో మద్యం వ్యాపారం

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):** ఎక్సైజ్ శాఖ నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘిస్తూ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో అక్రమ మద్యం విక్రయాలు నిర్భయంగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ అనుమతి పొందిన వైన్ షాపులు, బార్‌లలో మాత్రమే మద్యం విక్రయం జరగాలన్న స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, మండల కేంద్రంలోని కర్రల దుకాణాల సమీపంలో అనుమతి లేని వ్యక్తులు మద్యం విక్రయిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కొద్దికాలంగా కొనసాగుతున్న ఈ పరిస్థితి ఇప్పుడు బహిరంగ రహస్యంగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం కిరాణా దుకాణాలు, పాన్ షాపులు, కర్రల దుకాణాలు వంటి సాధారణ వాణిజ్య కేంద్రాల్లో మద్యం విక్రయానికి ఎలాంటి అనుమతులు లేవు. అయినప్పటికీ, వాంకిడి మండల కేంద్రంలో కర్రల దుకాణాల వద్ద మద్యం సీసాలు సులభంగా లభ్యమవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. కొందరు వ్యాపారులు ఇతర సరుకుల ముసుగులో మద్యం విక్రయిస్తూ అధికారుల కళ్లముందే అక్రమ వ్యాపారం సాగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.ముఖ్యంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రులు, ప్రార్థనా స్థలాలు, జనసాంద్రత అధికంగా ఉండే ప్రాంతాల సమీపంలో మద్యం విక్రయం పూర్తిగా నిషేధించబడినది. ఈ నిబంధనలను పూర్తిగా విస్మరిస్తూ మండల కేంద్రంలోని జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోనే అక్రమ విక్రయాలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. పిల్లలు, మహిళలు, వృద్ధులు తిరిగే మార్గాల్లో మద్యం విక్రయాలు జరగడం వల్ల సామాజిక వాతావరణం కలుషితమవుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా రహదారులపై, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, విక్రయించడం నేరంగా పరిగణించబడుతుందని చట్టం స్పష్టంగా పేర్కొంటోంది. అయినా మండల కేంద్రంలో రోడ్ల పక్కన మద్యం సేవిస్తూ గొడవలకు దిగడం, అసభ్య ప్రవర్తన చూపడం వంటి ఘటనలు పెరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. దీనివల్ల రాత్రివేళల్లో మహిళలు, విద్యార్థులు రహదారులపై వెళ్లేందుకు భయపడే పరిస్థితి ఏర్పడుతోందని చెబుతున్నారు. నిబంధనల ప్రకారం మద్యం విక్రయించే ప్రతి ప్రదేశంలో లైసెన్స్ వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలి. అలాగే నిర్ణీత సమయాలకు మించి మద్యం విక్రయించడం, లైసెన్స్ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం నిర్వహించడం చట్ట ఉల్లంఘనగానే పరిగణిస్తారు. అయితే వాంకిడి మండల కేంద్రంలో జరుగుతున్న అక్రమ విక్రయాల్లో లైసెన్స్ వివరాలు ఎక్కడా కనిపించకపోవడం గమనార్హం. ఇది నిబంధనలపై ఎంతటి నిర్లక్ష్యం కొనసాగుతోందో చెప్పే ఉదాహరణగా మారింది. ఎక్సైజ్ చట్టం ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, మద్యం సీజ్ చేయడం, లైసెన్స్ రద్దు లేదా సస్పెన్షన్ వంటి కఠిన చర్యలు తీసుకునే పూర్తి అధికారం ఎక్సైజ్ అధికారులకు ఉంది. అక్రమంగా మద్యం విక్రయాలు కొనసాగుతున్న ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, దాడులు చేపట్టాలని నిబంధనలు సూచిస్తున్నాయి. అయినప్పటికీ వాంకిడి మండల కేంద్రంలో ఇలాంటి చర్యలు కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ అక్రమ మద్యం విక్రయాల వల్ల కుటుంబాల్లో కలహాలు పెరగడం, ఆర్థిక ఇబ్బందులు అధికమవడం, యువత తప్పుదారులు పట్టే ప్రమాదం ఉందని గ్రామ పెద్దలు హెచ్చరిస్తున్నారు. మద్యం మత్తులో జరిగే గొడవలు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తు న్నాయని, పోలీస్, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వాంకిడి మండల కేంద్రంలో ప్రత్యేక దాడులు నిర్వహించి అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. లేనిపక్షంలో ప్రజా ఆగ్రహం పెరిగే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.

# ప్రజల గడపల వద్దకు వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే టీఆర్పి విధానం

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- టీఆర్పి అభ్యర్థుల తరఫున మంచిర్యాల జిల్లాలో విస్తృత ఇంటింటి ప్రచారం



**మంచిర్యాల, 8, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** ప్రజల గడపల వద్దకు వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పి) విధానమని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు . మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్లో టీఆర్పి అభ్యర్థుల తరఫున మంచిర్యాల జిల్లాలో విస్తృత ఇంటింటి ప్రచారానని శనివారం రాత్రి నిర్వహించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్పి అభ్యర్థుల ఆశయాలు, పార్టీ విధానాలు, స్థానిక సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను విన్న వెంటనే స్పందించి పరిష్కారం చూపే పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీయేనని ఆయన స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పి)) తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా పార్టీ నాయకులు విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో పాటు తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్టేట్ సెక్రటరీ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ కొమ్ముల ప్రవీణ్ రాజ్ పాల్గొని ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. కొమ్ముల ప్రవీణ్ రాజ్ కూడా మాట్లాడుతూ, మున్సిపల్ స్థాయిలో నిజమైన ప్రజాపాలన అందించాలంటే టీఆర్పి అభ్యర్థులకు ప్రజలు అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. పట్టణాల సమగ్ర అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారం, పారిశుధ్యం మెరుగుదల, ఉపాధి అవకాశాల కల్పన వంటి కీలక అంశాలపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరి శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు అల్లబోయిన ఓదెల్ యాదవ్, బొడ్డుపల్లి చంద్రశేఖర్, మంచిర్యాల జిల్లా టీఆర్పి అధ్యక్షులు మహేష్ వర్మ, యువజన విభాగం అధ్యక్షులు దినకర్, తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంచిర్యాల పట్టణ కేంద్రంలో శనివారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొనగా, ప్రజల నుంచి విశేష స్పందన లభించినట్లు పార్టీ నాయకులు తెలిపారు.



# తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో అవినీతి అక్రమాలకు కాంగ్రెస్ పార్టీ పాల్పడింది

**మంచిర్యాల, 8, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో అవినీతి అక్రమాలకు కాంగ్రెస్ పార్టీ పాల్పడిందని బిజెపి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎలక్షన్స్ ఇంచార్ అబ్బాయి పటేల్ తీవ్రంగా ఆరోపించారు మంచిర్యాల బిజెపి జిల్లా కార్యాలయంలో ఆదివారం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎలక్షన్స్ ఇంచార్ అబ్బాయి పటేల్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో కూడా అదేవిధంగా అవినీతి అక్రమాలకు అడ్డగామారి గుండాయిజానికి అడ్డు అదుపు లేకుండా పోయి ఇక్కడ ఎన్నో రకాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. కాబట్టి అవినీతి, అక్రమాలకు తావులేకుండా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో బిజెపి పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన " వికసిత్ మంచిర్యాల బిజెపి సంకల్ప" పత్రాన్ని విడుదల చేశారు . దీని ద్వారా భారతీయ జనతా పార్టీ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ విజయం సాధించుకున్నట్లయితే కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎన్నో రకాల నిధులు వస్తాయని, ఆ నిధుల ద్వారా మన మంచిర్యాల కూడా అభివృద్ధి చెందుతుందని కాబట్టి ప్రజలందరూ కూడా అది గమనించి మంచిర్యాల కార్పొరేషన్‌లో బిజెపిని గెలిపించలని ప్రజలందరినీ కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ ఎంపీ వెంకటేష్ నేత ,జాతీయ కౌన్సిల్ మెంబర్ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్ ,జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్, కృష్ణమూర్తి, వెంకటేశ్వరరావు, తుల ఆంజనేయులు, అమీర్ శెట్టి రాజు ,రంగ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల ఫైర్ స్టేషన్ భూమిని ఎమ్మెల్యే కబ్జా చేస్తే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం

**మంచిర్యాల, 8, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల ఫైర్ స్టేషన్ భూమిని ఎమ్మెల్యే కబ్జా చేస్తే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ప్రకటించారు .మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ , మంచిర్యాల ఎమ్మెల్యే మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఫైర్ స్టేషన్ నిర్మించి ఉన్న స్థలాన్ని అక్రమంగా,దొంగ పేపర్లు తయారు చేసి తక్కువ రేటుకు కాజేయాలని చూస్తున్నారని ఆరోపించారు .అదే జరిగితే ఫైర్ స్టేషన్ ముందు ఆమరణ నిరాహార దీక్ష కు సిద్ధం అని మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. అధికారులు తప్పుడు పేపర్ల తయారు చేయడానికి సహకరిస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, మాజీ కౌన్సిలర్ వంగ తిరుపతి , నాయకులు ఎర్రం తిరుపతి,ముత్తే రాజేశం,పెట్టం లక్ష్మణ్, కర్రు శంకర్,బండారి తిరుపతి,కలువల వెంకట సాయి కృష్ణ,కుందరపు రమేష్,రఫీ ఖాన్ మరియు దండేపల్లి మండల అధ్యక్షులు చుంచు శ్రీనివాస్ గారు,హాజీపూర్ మాజీ వైస్ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్, దండేపల్లి మాజీ ఎంపీపీ అనిల్ ,తదితరులు పాల్గొన్నారు .



# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు

**మంచిర్యాల, 8, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మొదటిసారిగా ఏర్పాటైన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం నేటి సాయంత్రం తో ముగియనుండటంతో, ఇప్పుడు రాజకీయ వాతావరణం మొత్తం ఫలితాల అంచనాల వైపు మళ్లింది. 60 డివిజన్లలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్,టిఆర్పి ,బిఎస్పి తో పాటు చిన్న పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉండగా, ఈ ఎన్నికలు కేవలం స్థానిక పాలనకే పరిమితం కాకుండా రాష్ట్ర రాజకీయాలకు సూచికగా మారాయి.

**కాంగ్రెస్‌పార్టీ : అధికార హోదా సంస్థాగత బలం**

కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో అధికారంలో ఉన్న పార్టీగా తన బలాన్ని పూర్తిగా వినియోగించుకుంటున్నది . ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ఇతర రాష్ట్ర,కేంద్ర ఈ పార్టీ నాయకుల విస్తృత పర్యటన పార్టీకి ప్రధాన ఆయుధంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సింగరేణి కార్మికులకు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలు కాంగ్రెస్ ప్రచారంలో ప్రధానంగా వినిపించాయి. ప్రత్యేకంగా శ్రీరాంపూర్ ఏరియాలో కార్మికుల ఓటు బ్యాంక్ కాంగ్రెస్‌కు కీలకం. ఐఎన్‌టీయూసీ ప్రాతినిధ్య గుర్తింపు సంఘంగా కొనసాగుతుండటం, అలాగే ఈ యూనియన్ జనరల్ సెక్రటరీ, తెలంగాణా మినిమమ వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ తో పాటు కేంద్ర నాయకులు జెట్టి శంకర్ రావు, ఇతర నాయకులు కోల్ బెల్ట్ వ్యాప్తంగా ఉన్న అన్ని కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని చేస్తున్న ఎన్నికల ప్రచారం పార్టీకి మానసిక ఆధిక్యాన్ని ఇచ్చిందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అయితే, అధికార వ్యతిరేకత అంశం ఎంత మేరకు ప్రభావం చూపుతుందో చూడాలి .

**బీజేపీ పార్టీ కి ఆత్మవిశ్వాసంతో కూడిన దూకుడు**

బీజేపీ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర గంగాధరరావు ఫడ్నవిస్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు , బీజేపీ రాష్ట్ర ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు ప్రచారంలో పాల్గొనడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో రఘునాథ్ ఎర్రవల్లి సాధించిన 40 వేలకు పైగా ఓట్లు పట్టణ ప్రాంతం ఎన్నికలు కావడంతో ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఓట్లు పడతాయని బీజేపీకి ఆశాజనకంగా కనిపిస్తున్నాయి. బీసీ మేయర్ అభ్యర్థి ప్రకటన ద్వారా బీజేపీ సామాజిక సమీకరణపై స్పష్టమైన వ్యూహంతో ముందుకు వెళ్లిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే స్థానిక స్థాయి సంస్థాగత బలం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లతో పోలిస్తే తక్కువగా ఉందన్న వాదన కూడా వినిపిస్తోంది.

**బీఆర్ఎస్ లో కేడర్‌పైనే ఆశలు**

ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్ ఈ ఎన్నికలను తన రాజకీయ పునరుద్ధరణకు అవకాశంగా చూస్తోంది. రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి హరీష్ రావు ఎన్నికల ప్రచారం పార్టీ కేడర్‌లో ఉత్సాహాన్ని నింపింది. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు,అతని కుటుంబ సభ్యులు రాష్ట్ర నాయకులు రంజిత్ కుమార్ ప్రచారం, అలాగే సింగరేణి ప్రాంతం శ్రీరాంపూర్ ఏరియాలో పార్టీ అనుబంధ కార్మిక సంఘం టిబిజికేఎస్ ప్రచారం తో ఈ ఎన్నికల్లో గెలిచి ఈ ప్రాంతం లో పూర్వ వైభవాన్ని పొందాలని భావిస్తున్నారు. అయితే గత పాలనపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలు, పార్టీపై ఉన్న అసంతృప్తి ఓటింగ్‌లో ఎంత మేరకు ప్రభావం చూపుతాయన్నది ప్రశ్నార్థకంగా ఉంది. అయినప్పటికీ, పార్టీకి ఉన్న సంప్రదాయ ఓటు బ్యాంక్ కొన్ని డివిజన్లలో బీఆర్ఎస్‌ను పోటీలో నిలబెడుతుందన్న అంచనాలు ఉన్నాయి.

**కీలకంగా మారిన కార్మిక ఓటు బ్యాంకు**

మంచిర్యాల జిల్లాలోని మున్సిపల్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌ఎన్నికల్లో సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల ఓట్లు గెలుపుఓటముల్లో కీలక పాత్ర పోషించనున్నాయి. కార్మిక సంఘాల ప్రభావం, గుర్తింపు సంఘం ఎవరితో ఉన్నదన్న అంశం ఓటర్ల నిర్ణయాన్ని ప్రభావితం చేసే అంశంగా మారింది. ఇదే అంశం కాంగ్రెస్‌కు కొంత అనుకూలంగా ఉన్నప్పటికీ, వ్యక్తిగత అభ్యర్థుల ఇమేజ్ కూడా తుది ఫలితాల్లో కీలకంగా మారే అవకాశం ఉంది.

**కుల సమీకరణ బీసీల పాత్ర**

ఈ ఎన్నికల్లో బీసీల పాత్రపై అన్ని పార్టీలూ ప్రత్యేక దృష్టి పెట్టాయి. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బిసి కి రేజేర్వ్యుడు కావడం తో ఈ పదవిపై బీసీ సమీకరణ ఎంత ప్రభావం చూపుతుందన్నది ఓట్ల లెక్కింపు తర్వాతే స్పష్టమవుతుంది. మహిళా అభ్యర్థులు, కొత్త ముఖాలు ఎక్కువగా బరిలో ఉండటం ఓటర్లలో కొత్త ఆలోచనలకు దారితీయవచ్చన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది. తుది మాటగా చెప్పాలంటే ..ప్రచారం ముగియ బోతున్న , నేటి సాయంత్రం ముగిసినా రాజకీయ వేడి ఇంకా చల్లారదనే చెప్పాలి . ఈ నెల 11న ఓట్ల లెక్కింపు, 13న ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలోమంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ రాజకీయ భవిష్యత్తు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతుందో చూడాలి. ఈ ఫలితాలు కేవలం మున్సిపల్ పాలక మండలినే కాదు, జిల్లాలో భవిష్యత్ రాజకీయ దిశను కూడా నిర్ధారించే సూచికగా మారనున్నాయి.

## బంజారా సంస్కృతి ప్రతిబింబించేలా జయంతి వేడుకలు నిర్వహించాలి : అజ్మీరా శ్యామ్ నాయక

**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి:** బంజారాల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలోని అజ్మీరా శ్యామ్ నాయక్ గారి క్యాంపు కార్యాలయంలో సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు చౌవాన్ గుణవంత్ రావు, ప్రధాన కార్యదర్శి రూప్ల నాయక్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ గారు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. బంజారా సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, బంజారా సమాజాన్ని ఏకం చేసిన మహనీయుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. ఆయన చూపిన శాంతి, అహింస మార్గాలు నేటి రాజకీయ వ్యవస్థకు కూడా మార్గదర్శకమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బంజారా సమాజానికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గ్రామం వరకు తీసుకెళ్లడంలో పార్టీ శ్రేణులు, ఉత్సవ కమిటీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఫిబ్రవరి 17న నిర్వహించనున్న 287వ జయంతి ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల భాగస్వామ్యంతో బంజారాల సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.



## నర్సాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోషమ్మ బోనాలు, ఎల్లమ్మ పట్నాలు

**దండేపల్లి,ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి):** మండలంలోని నర్సాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి పట్నాలు, పోషమ్మ బోనాల వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఏటా ఆనవాయితీగా వస్తున్న ఈ వేడుకలను పురస్కరించుకుని గౌడ కులస్థులు భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచే అమ్మవారి ఆలయాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రంగురంగుల ముగ్గులతో 'పట్నాలు' వేశారు. పోచమ్మ తల్లికి గౌడ మహిళలు నిష్ఠతో తయారు చేసిన బోనాలను తలపై పెట్టుకుని, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా వెళ్లి సమర్పించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. భక్తిభావంతో సాగిన ఈ వేడుకలు స్థానికంగా అందరినీ ఆకట్టుకున్నాయి.

## రామగుండం 41 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబును ఆదరిస్తున్న ప్రజలు

**ఫిబ్రవరి 8, సిర్పూర్(టి) నియోజకవర్గం ప్రజా జ్యోతి:** పెద్దపల్లి జిల్లా రామగుండం 41వ డివిజన్ తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ బలపరుస్తున్న రామగుండం 41వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు ను ప్రజలు ఆదరిస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ అన్నారు. డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు ప్రచారానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోలేటి శంకర్ గౌడ్, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇదునూరి నర్సింగ్ నాయకులు కార్యకర్తల తో కలిసి రామగుండం 41వ డివిజన్లో గడపగడపకు వెళ్లి టెలిఫోన్ గుర్తుకు ఓటు వేసి డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. అనంతరం తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.... వృద్ధులను,మహిళలను,యువతి, యువకులను సబ్బండ వర్గాల ప్రజలను కలిసి డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు టెలిఫోన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించా లని విజ్ఞప్తి చేశామని అన్నారు. ప్రజల నుండి మంచి స్పందన ఉందని అన్నారు. డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు 41 వ డివిజన్ కార్పొరేటర్ గా గెలుపు ఖాయమని అన్నారు. టిఆర్ఎస్ డి పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర నాయకులు నరాల సత్యనారాయణ నాయకత్వంలో టిఆర్ఎస్ డి పార్టీ రామగుండం 41 డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి డాక్టర్ వాసం పల్లి ఆనంద్ బాబును కార్పొరే టర్ గా గెలిపిస్తే 41 వ డివిజన్ అభివృద్ధికై పాటుపడుతూ, అనారోగ్య మెడికల్ కారణంగా ప్రజలకు నిరంతరం ఒక ఎమర్జెన్సీ అంబులెన్స్ ను ఉచితంగా ప్రజల కొరకు డొనేట్ చేస్తామని అన్నారు. నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పనకు పాటుపడు తూ.ప్రభుత్వ ,రుణాలు అందేలా చూస్తామని అన్నారు. ఒంటరి మహిళలకు, వృద్ధాప్య,వితంతు పింఛన్లు, కొత్త రేషన్ కార్డుల కల్పన తో పాటు డివిజన్ ను మోడల్ డివిజన్ గా అభివృద్ధికి పాటుపడతానని రామగుండం 41 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు అన్నారు.



# వ్యవసాయానికి శ్రమ దొరకని దుస్థితి

**కూలీల కొరతతో రైతన్నలపై పెరుగుతున్న భారాలు**

**పత్తి ఏరేతలో వలస శ్రమ ఆధిపత్యం**



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లాలో కూలీల కొరత రైతన్నలను తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టేస్తోంది. వ్యవసాయం ఆధారంగా జీవనం సాగిస్తున్న రైతులు సాగు చివరి దశలో ఎదుర్కొంటున్న ఈ సమస్య, వారి శ్రమకు తగిన ఫలితం దక్కకుండా చేస్తుందనే ఆందోళనను పెంచుతోంది.ఒకవైపు వరి కోతలు, మరోవైపు పత్తి ఏరేత పనులు ఒకేసారి ప్రారంభం కావడంతో కూలీల డిమాండ్ ఆకాశాన్ని తాకుతోంది.పత్తి తడిసి నష్టపోకుండా ముందుగానే సేకరించాలన్న ఒత్తిడి రైతులను పరుగులు పెట్టిస్తోంది. అయితే స్థానికంగా సరిపడా కూలీలు లభించకపోవడంతో రైతులు తప్పనిసరిగా వలస కూలీలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది రైతులపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతోంది. గ్రామాల నుంచి నగరాల వైపు కూలీల వలస జిల్లాలో కూలీల కొరతకు ప్రధాన కారణంగా స్థానిక యువత వ్యవసాయ పనులకు ఆసక్తి చూపకపోవడమేనని రైతులు చెబుతున్నారు. గ్రామాల్లో పని ఉన్నప్పటికీ ఉపాధి హామీ పనులు, నగరాల వైపు వలసలు పెరగడం వల్ల వ్యవసాయానికి కావలసిన శ్రమ దొరకడం కష్టమవుతోంది. కొందరు యువకులు కూలీ పనులకన్నా ఇతర ఉపాధి మార్గాలవైపు మొగ్గు చూపడం కూడా ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. బ్రోకర్ల మధ్యవర్తిత్వం.. పెరుగుతున్న ఖర్చులు స్థానికంగా కూలీలు దొరకకపోవడంతో రైతులు మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హర్యాణా, ఢిల్లీ వంటి రాష్ట్రాల నుంచి వలస కూలీలను తెప్పించుకుంటున్నారు. ఈ ప్రక్రియ మొత్తం బ్రోకర్ల ఆధీనంలో నడుస్తుండటంతో ఖర్చులు మరింత పెరుగుతున్నాయి. ఒక్కో కూలీ జట్టుకు బ్రోకర్‌కు రూ.3 వేల నుంచి రూ.6 వేల వరకు కమీషన్ చెల్లించాల్సి వస్తోంది. అంతేకాకుండా వాహనాల అద్దెకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు ఖర్చవుతోందని రైతులు వాపోతున్నారు.రైతులపై పడుతున్న అదనపు బాధ్యతలు వలస కూలీలను తెప్పించడమే కాకుండా వారికి బస, భోజనం, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత కూడా రైతులదే. గ్రామ శివార్లలో గుడారాలు ఏర్పాటు చేసి, వంట సామగ్రి సమకూర్చి, తాగునీటి వసతి కల్పిస్తున్నారు. పిల్లాపాపలతో వచ్చిన కూలీల కుటుంబాలు పొలాల సమీపంలోనే నివసిస్తూ తెల్లవారుజామునే చేలల్లోకి వెళ్లి పనులు ప్రారంభిస్తున్నారు. వలస కూలీల జీవన పోరాటం వలస కూలీలు తమ స్వగ్రామాల్లో ఉపాధి అవకాశాలు లేకపోవడంతో వేల కిలోమీటర్లు ప్రయాణించి ఇక్కడికి వస్తున్నారు.మూడు నెలల పాటు నిరంతర ఉపాధి లభిస్తుందనే ఆశతో కుటుంబాలతో సహా జిల్లాకు చేరుకుంటున్నారు. ఈ సీజన్‌లో రూ.40 వేల నుంచి రూ.80 వేల వరకు సంపాదించి ఇంటికి తీసుకెళ్లాలన్నదే వారి లక్ష్యంగా మారింది. కిలో పత్తికి రూ.10 చొప్పున ఒప్పందం కుదుర్చుకొని సీజన్ మొత్తాన్ని ఒకే వేతనంతో పూర్తి చేస్తున్నారు. వేతన వ్యత్యాసాలు.. రైతుల ఆందోళన స్థానిక కూలీలు క్వింటాలుకు వెయ్యి రూపాయలు తీసుకుంటుండగా, రెండో, మూడో విడతల్లో ఈ వేతనం మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. దీంతో సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి ధరలు ఆశించిన స్థాయిలో లేకపోతే పెట్టుబడి కూడా తిరిగిరాదన్న భయం రైతుల్లో నెలకొంది. వాతావరణ ప్రభావం ఈ ఏడాది వర్షాలు ఆలస్యంగా కురవడంతో పత్తి చెట్లు పచ్చగానే ఉండి కాయలు ఆలస్యంగా పగిలాయి.ప్రస్తుతం రెండో విడత సేకరణ పనులు ప్రారంభమయ్యాయి. చలి తీవ్రత పెరిగి పగటి పూట ఎండలు కాస్తుండటంతో మరో వారం నుంచి పది రోజుల్లో పత్తి సేకరణ పనులు పూర్తి స్థాయిలో ఊపందుకుంటాయని రైతులు భావిస్తున్నారు. కాయలు పూర్తిగా పగిలితే కూలీలకు మరింత పని దొరకనుందని అంచనా వేస్తున్నారు.ప్రభుత్వ దృష్టి అవసరం కూలీల కొరత సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. వ్యవసాయ పనులకు స్థానిక కూలీలను ప్రోత్సహించే విధానాలు, యాంత్రీకరణకు సబ్సిడీలు, కూలీలకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని సూచిస్తున్నారు. లేకపోతే రాబోయే కాలంలో వ్యవసాయం చేయడం మరింత భారంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు.కూలీలు దొరకడం అతి కష్టంగా మారిందని రైతులు పేర్కొంటున్నారు.

**మరో సంచికలో ప్రత్యేక కథనంతో మరిన్ని వివరాలతో రైతుల కన్నీటి వ్యధ మీ ప్రజాజ్యోతి లో పత్రికలో!.**

# కాంగ్రెస్ గెలిస్తేనే మున్సిపాలిటీలకు సుస్థిర అభివృద్ధి

**ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**



**మంచిర్యాల, 8, ఫిబ్రవరి( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే మున్సిపాలిటీల్లో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు స్పష్టం చేశారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లోని అన్ని 60 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తే మరింత వేగవంతమైన అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మ్యాక్స్ షాపింగ్ మాల్ వద్ద ఆదివారం రాత్రి 14, 19, 45, 46, 47, 48, 59 డివిజన్ల ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఖఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఒక్క మాటతో రాష్ట్రవ్యాప్తంగా మంచిర్యాల నియోజకవర్గాన్ని రెండవ స్థానంలో నిలిపిన ఘనత ప్రజలకే దక్కుతుందని, ఇప్పుడు జరుగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా అన్ని డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. అలాగే 14, 19, 45, 46, 47, 48, 59 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కార్పొరేటర్ అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటును 'చేతి' గుర్తుకు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలపై ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షానే నిలుస్తుంది

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):**ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చునర్కర్ రాజ్ కుమార్, 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కృష్ణమ్మలకు మద్దతుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆదివారం ఆయా వార్డుల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుగుణక్క ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పట్టణ అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు తదితర మౌలిక వసతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ప్రజల సమస్యలపై ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షానే నిలుస్తుందని, అభివృద్ధిసంక్షేమమే కాంగ్రెస్ విధానమని సుగుణక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు అభ్యర్థులు పాల్గొని ముమ్మర చేశారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారు.

# కమలం పువ్వు గుర్తుతో ప్రజల్లోకి వెళ్లిన మాటూరి రాజయ్య

**మాటూరి రాజయ్య గెలుపే లక్ష్యం ఆసిఫాబాద్ మున్సిపాలిటీ**

**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ 10వ వార్డులో పరిధిలోని 10వ వార్డు కౌన్సిలర్ ఎన్నికల నేపథ్యంలో ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ ఎన్నికల్లో 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా శ్రీ మాటూరి రాజయ్య బరిలో నిలిచారు. ఆయన కమలం పువ్వు గుర్తుపై పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థి శ్రీ మాటూరి రాజయ్య వార్డు పరిధిలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ, ప్రజలను కలుసుకుంటున్నారు. స్థానిక సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన హామీ ఇస్తున్నారు. అలాగే ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటానని తెలిపారు. ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, "కమలం పువ్వు గుర్తుకే మన ఓటు వేసి ఆశీర్వదించాలని" కోరారు. ప్రచార కార్యక్రమాల్లో పార్టీ బీజేపీ పార్టీ విషల్ కాంద్రే బీజేపీ సీనియర్ నాయకుడు సతీష్ బాబు చిలుకూరి మహేష్ మాటూరి నిఖిల్ అఖిల్ మరియు కార్యకర్తలు పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు. స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారానికి సహకారం అందించారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సింగరేణి మనుగడ

- అసత్య ప్రచారాలు చేస్తున్న హరీష్ రావు
- ఏఐటీయుసీ వ్యవహారం విచిత్రం
- ఐఎన్టీయుసీ లీడర్ జనక్ ప్రసాద్




**నస్పూర్,ఫిబ్రవరి 8, ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సింగరేణి మనుగడ సాగుతుందని ఐఎన్టీయుసీ నాయకులు జనక్ ప్రసాద్ తెలిపారు. ఆదివారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన ఆరోపణలు అవాస్తవం అన్నారు. గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల కష్టాన్ని దోచుకుందని, సిఎస్ఆర్ నిధుల సిద్దిపేట, సిరిసిల్లకు తరలించార లేదా తెలపాలన్నారు. సింగరేణిలో ఒక్క టెండర్ వచ్చిన పనులు అప్పగించింది మీ ప్రభుత్వం కాదా అన్నారు. మీ ప్రభుత్వం కాంట్రాక్టులు ఇస్తే నిజాయితీ కాంగ్రెస్ఇస్తే అవినీతా అని ప్రశ్నించారు. కార్మికులను సంప్రదించకుండా మెడికల్ కాలేజీకి 500కోట్లు ఎందుకిచ్చారు, కార్మికుల వారసులకు ఎన్ని సీట్లు ఇచ్చారు తెలపలన్నారు.

**నిలకడ లేని ఏఐటీయుసీ విమర్శలా....**

మున్సిపల్ ఎన్నికలలో ప్రాంతాలను బట్టి పోత్తులు పెట్టుకుంటున్న ఏఐటీయుసీ విమర్శలు చేస్తుంటే కార్మికులు నవ్వుకుంటున్నారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ప్రాతినిధ్య సంఘంగా ఉన్న ఏఐటీయుసీ నేడు విమర్శలు చేయడం తగదన్నారు. ఎన్నికల తరువాత కార్మికుల ప్రధాన సమస్యలైన కొత్త గనులు, సొంత ఇంటి పథకం, మారుపేర్ల మార్పు, పెర్క్స్ పై ఇన్కంటాక్స్ రద్దు లాంటి అనేక సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక లీడర్లు శంకర్ రావు, సమ్మయ్య, రవీందర్ రెడ్డి. శ్రీనివాస్, జీవన్ జోయల్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పాలనలో ప్రజల భాగస్వామ్యం కీలకం

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):** జనకపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఎన్నికల షెడ్యూల్ సమీపిస్తున్న వేళ, వార్డు అంతటా ప్రచార కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో కౌన్సిలర్ ఇంచార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సిహెచ్ శైలజకి మద్దతుగా వాంకిడి మాజీ జెడ్పీటీసీ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. వార్డు పరిధిలోని కాలనీలు, గల్లీలు, నివాస ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టి ప్రజలను నేరుగా కలుసుకోవడం ఈ ప్రచారానికి ప్రధాన లక్ష్యంగా నిలిచింది. స్థానిక సమస్యలు, ప్రజల అవసరాలు, వార్డు అభివృద్ధిపై అభిప్రాయాలను తెలుసుకునే ప్రయత్నం జరిగింది.ఇంటింటి ప్రచారంతో ప్రజల మధ్యకు 14వ వార్డులో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి భిన్నమైన స్పందనలు లభించాయి.కొందరు తమ సమస్యలను వివరించగా, మరికొందరు సూచనలు చేశారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక అంశాలపై ప్రజలు మాట్లాడారు.. కొన్ని కాలనీల్లో తాగునీటి సరఫరా సరిగా లేదని, వేసవికాలంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు తెలిపారు. మరికొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక వర్షాకాలంలో నీరు నిలిచిపోతున్నదని వాపోయారు. రోడ్లపై గుంతలు, ధ్వంసమైన సీసీ రోడ్లు, మట్టిరోడ్ల సమస్యలను కూడా ప్రజలు ప్రస్తావించారు.ఈ అంశాలను గమనించిన ప్రచార బృందం, ప్రజల మాటలను నమోదు చేసుకుంటూ, వాటిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ప్రచారంలో అజయ్ కుమార్ పాత్ర ఈ ప్రచారానికి మాజీ జెడ్పీటీసీ అజయ్ కుమార్ నాయకత్వం వహించారు. వార్డులోని ప్రజలతో మమేకమవుతూ, గత అనుభవాల ఆధారంగా స్థానిక పాలనలో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించారు. ప్రజలతో నేరుగా మాట్లాడటం ద్వారా వార్డు పరిస్థితిపై సమగ్ర అవగాహన పొందే ప్రయత్నం చేశారు. అజయ్ కుమార్ మాట్లాడుతూ..



స్థానిక పాలనలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ప్రజలు తెలిపిన సమస్యలను పాలకులకు చేరవేయడమే లక్ష్యమని తెలిపారు.మున్సిపాలిటీ స్థాయిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు.కౌన్సిలర్ ఇంచార్జ్‌గా సిహెచ్ శైలజ బాధ్యతలు సిహెచ్ శైలజ కౌన్సిలర్ ఇంచార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ, వార్డు సమస్యలపై దృష్టి సారిస్తున్నారని ప్రచారంలో పాల్గొన్న నాయకులు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పని చేయడం తమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి విషయంలో తటస్థంగా వ్యవహరిస్తూ, అవసరమైన చోట్ల అధికారులను సంప్రదించి సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసి, వాటికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపాలని ఉద్దేశమని చెప్పారు. మహిళలు, యువత భాగస్వామ్యం ఈ ప్రచారంలో మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గృహిణులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ సమస్యలను వివరించారు. ముఖ్యంగా పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాల అంశాలను మహిళలు ఎక్కువగా ప్రస్తావించారు. యువత ఉపాధి అవకాశాలు, క్రీడా సదుపాయాలు, చదువుకు సంబంధించిన సమస్యలపై మాట్లాడారు. వార్డు స్థాయిలో యువతకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని సూచనలు చేశారు. వార్డు సమస్యలపై సమగ్ర చర్చ ప్రచారంలో భాగంగా జరిగిన సమావేశాల్లో వార్డు సమస్యలపై విస్తృత చర్చ జరిగిందని ఆకాంక్షించారు.



# సెండే గణేష్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేసిన కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి:** దస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న 2వ వార్డు కౌన్సిలర్ ఎన్నికల ప్రచారం రోజురోజుకూ మరింత ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ ఎన్నికల నేపథ్యంలో 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సెండే గణేష్‌కు మద్దతుగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె వార్డు పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ స్థానిక ప్రజలను కలుసుకున్నారు. సెండే గణేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించి మున్సిపాలిటీలో అభివృద్ధికి దోహదం చేయాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆమె వివరించారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి పార్టీ కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు మర్సకోల సరస్వతి, జబరే రవీందర్తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వార్డు అంతటా బీఆర్ఎస్ జెండాలతో, నినాదాలతో ప్రచారం ఉత్సాహభరితంగా సాగింది. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రచారానికి మద్దతు తెలిపారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. దీంతో 2వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి సెండే గణేష్ గెలుపుపై పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల పరిశీలకుడు ప్రీతంకు ఘన సన్మానం

**ఎన్నికల వ్యూహంపై అజ్మీరా శ్యామ్ నాయక్ ఆధ్వర్యంలో సమీక్ష**

**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంకు ఆదివారం ఘన సన్మానం జరిగింది. ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మంగతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రీతంకు శాలువాతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణ, వార్డు స్థాయి సమన్వయం, ప్రచార వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని అజ్మీరా శ్యామ్ నాయక్ పిలుపునిచ్చారు. పార్టీని మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన మాజీ జెడ్పీటీసీ దుర్గం సోమయ్య, సీనియర్ నాయకులు పాస్తం పోచం, శేషరావు, రవి నాయక్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# పేద బిడ్డకు అవకాశం వచ్చింది ఆశీర్వదించి గెలిపించండి

**12వ వార్డు కార్నర్ సమావేశంలో భూక్యా జాన్సన్ నాయక్**



**ఖానాపూర్ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖానాపూర్ మున్సిపాలిటీ లోని సుభాష్ నగర్ 12వ వార్డు కార్నర్ మీటింగ్ లో ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఎస్టీ పేద గోండు బిడ్డా తొడసం ఇందిరను గెలిపించాలని ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కరెంట్ కష్టాలు, అవినీతి, మోసం మొదలయ్యాయి. అని, కేసీఆర్ కాలంలో 24 గంటల కరెంట్ ఇచ్చారని. దానివల్ల కార్మికులకు చేతినిండా పని దొరికింది, అని అన్నారు మళ్ళీ కాంగ్రెస్ రాగానే వారానికి ఒకరోజు కరెంట్ తీసేస్తున్నారని ఆరోపించారు అన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రతినెలా ఒక స్కామ్ చేస్తూ స్కామ్ క్యాలెండర్ తెచ్చారన్నారు ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపాలిటీ లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు 1,2,3,4,6, 7,8 వార్డుల్లో ఇంటింటా తిరిగి జాన్సన్ నాయక్ ప్రచారం చేశారు. ఇక్కడ నీటి సమస్య ఎక్కువగా ఉందని ప్రతి ఇంటికి నీళ్లను అందిస్తామని పేదలకు ఇళ్ల స్థలాలు, రోడ్లు, డ్రైనేజీలు కట్టించే బాధ్యత బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో జాన్సన్ నాయక్ తో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సక్కరం శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసిరాము నాయక్ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు కారు గుర్తుకుఓటేసి గెలిపించాలని కోరారు

# అధికార పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించండి

**అభివృద్ధి సంగతి నేను చూసుకుంటా**

**ప్రచార సమావేశాల్లో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ హామీ**



**ఖానాపూర్ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి ) :** ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఖానాపూర్ పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థుల్ని గెలిపించడం మీ బాధ్యత పట్టణ అభివృద్ధిని పూర్తిస్థాయిలో స్కూల్స్ చూసుకునే సంగతి నేను చూసుకుంటానని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు ఆదివారం ఖానాపూర్ పట్టణ పురపాలక సంఘ ఎన్నికల ప్రచార సభ కార్నర్ సమావేశాలలో ఆదివారం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే కోట్లాది రూపాయలతో త్రాగునీరు మురికి కాలువలు సిసి రోడ్లు నిర్మించామని పట్టణంలో గల అన్ని వార్డుల్లో మార్నింగ్ లో తిరిగిన అనుభవంతో చాలా ఏ వార్డులో ఏ సమస్యలు ఉన్నాయో తాను తెలుసుకున్నానని తప్పకుండా పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు పట్టణంలో గల 12 వార్డుల్లో ఇంటింటా తిరిగి ప్రచారాన్ని కొనసాగించారు ఈ సందర్భంగా పలు వార్డుల్లో సమస్యలను లేవనెత్తిన ప్రజలకు ప్రశాంతంగా సమాధానాలు ఇస్తూ తాను పేదింటి బిడ్డగా పరిస్థితులు తెలుసుకొని ఇదిరమ్మ ఇంటి నుంచి మీ ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా అయ్యానని అన్నారు ప్రజల కష్ట సుఖాలు ఉడతడుగులు పట్టణ అభివృద్ధి పై తెలిసిన వ్యక్తిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి తో పాటు మంత్రుల వద్ద నుంచి నిధులు మంజూరు చేయించి పనిచేసి చూపిస్తామని ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులందరికీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు ఇంకా మూడు సంవత్సరాలు ప్రభుత్వం అధికారంలో ఉంటుందన్న విషయాన్ని గమనించాలని కోరారుఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు బరిలో నిలిచిన అభ్యర్థులు ఏ వార్డు సమావేశంలో అక్కడ పాల్గొనె లాచేసి ప్రజలకు పరిచయం చేయించి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఓటు వెయ్యాలని కోరారు

# గుడుంబా వ్యాపారికి రూ 25 వేల జరిమానా

**ఇచ్చోడ ఎక్సైజ్ సిఐ జుల్ఫేకర్ అహ్మద్**

**బోథ్, ఫిబ్రవరి 8,(ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన గుడుంబా వ్యాపారి రాథోడ్ సచిన్ కి రూ 25 వేల జరిమానా విధించిన ట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జుల్ఫేకర్ అహ్మద్ తెలిపారు. రాథోడ్ సచిన్ ఉత్తమ్ అ నే వ్యక్తి పలుమార్లు గుడుంబా తయారు చేస్తూ దొరకడంతో బోథ్ తహసీల్దార్ వద్ద ఆది వా రం హాజరుపర్చగా తహసిల్దార్ ఆ వ్యాపారికి రూ 25,000/- రూపాయలు జరిమానా విధిం చారని,ఆజరిమానా ను సదరు వ్యక్తి తో ఆదివారం చాలన్ రూపం లో 25,000 రూపాయ లు చెల్లించినట్లు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్ తెలి పారు. ఎవరైనా మహారాష్ట్ర కి చెందిన లిక్కర్ గానీ, గుడుం బా, బెల్లం కలిగి ఉన్నా, అమ్మి నా, రవాణా చేసినా కఠిన చ ర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్ తెలిపారు.





# ఆర్థిక సహాయం అందజేత

**బోథ్, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని ధన్నూర్ బి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుడు సంగేపు రమేష్ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. అతని ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండడంతో ఇది చూసి చలించిన బి ఆర్ ఎస్ వార్డు మెంబర్స్ ఆసల సదాశివ్, పసుల గంగయ్య, కారం అర్జున్, తుర్తి రాజు నల్లల రవీందర్ లు ఆదివారం ఆర్థిక సహాయాన్ని అందించి. తమ పెద్ద మనసును చాటుకున్నారు. ఆర్థిక చేయుతకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ముత్యాల పోచమ్మను దర్శించుకున్న బిజెపి మాజీ ఎంపీ నవనీత్ కౌర్ ఆలయ కమిటీ సన్మానం



**ఖానాపూర్ ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో గల శ్రీ శ్రీ శ్రీ ముత్యాల పోచమ్మను మాజీ మహారాష్ట్ర ఎంపీ బిజెపి నాయకురాలు నవనీత్ కౌర్ దర్శించుకున్నారు ఆదివారం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రచార నిమిత్తం ఖానాపూర్ విచ్చేసిన సందర్భంగా స్థానికఆలయంలో 20వ వార్షికోత్సవం జరుగుతున్న పోచమ్మ అమ్మవారిని దర్శి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కల్వకుంట్ల నారాయణ పలువురు కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు హైదరాబాద్ కు చెందిన చండీ ఉపాసకులు పాలెం మనోహర్ శర్మ అర్చకులు శరత్చంద్ర శర్మ లు కౌర్ ను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు రితిష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ప్రచారంలో నేరడిగొండ బిఆర్ ఎస్ నాయకులు

**నేరడిగొండ ఫిబ్రవరి 08 ( ప్రజాజ్యోతి):** బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు నిర్మల్ మున్సిపల్ 40వ వార్డు చింతకుంట వాడ భారాస అభ్యర్థి ఆయన్న మాధవి రాజేందర్ ఇంటింటి. ప్రచారంలో భాగంగా 40వ వార్డు ఇంచార్జ్జీ, నేరడిగొండ మండల భారాస నాయకులు సాబ్లే సంతోష్ సింగ్, బంధం సర్పంచ్ భరద్వాల్ జీవన్, నేరడిగొండ ఉప సర్పంచ్ గోతి గులాబ్ సింగ్, శ్యామ్ కలసి 40 వ వార్డు మాధవిని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.



# ప్రజాప్రభుత్వం చేస్తున్న అభి వృద్ధిని చూసి ఓటెయ్యండి



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 8, (ప్రజా జ్యోతి):** ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటేయాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి ఆదిలాబాద్ అభివృద్ధికి బాటలు వేయాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంజ శ్రీకాంత్ రెడ్డి అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో ఆదిలాబాద్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 9, 12, 40,41 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పాల్గొని చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకాన్ని అందించడం జరిగిందన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డును అందించలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సిఎం రేవంత్ రెడ్డి పేదలకు సన్న బియ్యం అందించాలన్న ఉద్దేశంతో రేషన్ కార్డులను అందజేశారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో దాదాపు 50వేల పైగానే ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిందని, త్వరలోనే నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేస్తుందన్నారు.

## బి ఆర్ఎస్ ప్రభుత్వం లేకున్నా అ నిధులతోనే నేటికీ పనులు కొనసాగుతున్నాయి

**మాజీ మంత్రి జోగు రామన్న**



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 8,( ప్రజా జ్యోతి):** గత బిఆర్ ఎస్ ప్రభుత్వం పథకాలను రెట్టింపు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలు ఇవ్వడమే కాకుండా డబల్ ఇంజన్ సర్కారుల ఎమ్మెల్యే పాయల శంకర్ నడుచుకోవడం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరుస్తుందని. మాజీ మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బి ఆర్ఎస్ పార్టీ తనదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకుంటుంది. ఆదివారం నిర్వహించిన ప్రచారం పట్టణంలోని పలు వార్డులలో మాజీమంత్రి జోగు రామన్న ఓటర్లను కలుస్తూ ప్రచారాన్ని కొనసాగించారు.. ఇంద్రానగర్ శాంతి నగర్ , భాగ్యనగర్, తాటిగూడ, హమాలి వాడ,తాటిగూడ, తో పాటు గాంధీనగర్, రణదివ్య నగర్, కుర్షీద్ నగర్, సుందరయ్య నగర్ లలో ప్రచారాన్ని ఉవ్వెత్తున కొనసాగించారు. మహిళలు మంగళ హారతులతో బ్యాండ్ మేళాల మధ్య ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించి వారి అభిమానాన్ని చాటారు. ఆయా ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి. ర్యాలీలో బతుకమ్మ బోనాల సంస్కృతిని చాటి చెప్పుతూ మహిళలతో కలిసి జోగు రామన్న బతుకమ్మ ఆడుతూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగిందని,కోర్టులో కేసు వేయించి పనులను అడ్డుకున్నది ఎమ్మెల్యే కాదా అని ప్రశ్నించారు. మళ్లీ మున్సిపల్ ఎన్నికలు అనగానే ప్రారంభించిన పనులకే కొబ్బరికాయ కొట్టిన మరోసారి ఓట్లు దండుకునే మోసం చేస్తున్నారని జోగు రామన్న మండిపడ్డారు.. డబల్ ఇంజన్ సర్కార్ అంటూ ప్రచారం చేసిన ఈ ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వానికి డబల్ ఇంజన్ లా పని చేయడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వంలో కేసీఆర్ పాలన ప్రజలకు అండగా ఉంటూ అనేక సంక్షేమ పథకాలను అందిస్తుంటే వాటిని ఈ కాంగ్రెస్,బిజెపి ప్రభుత్వాలు కనుమరుగు చేస్తున్నాయని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి అదిలాబాద్ పర్యటనలో ఆదిలాబాద్ జిల్లా ప్రజల పక్షాన రేవంత్ రెడ్డిని ప్రశ్నించాల్సిన వ్యక్తి సీఎంను పొగడ్తల్లో ముంచేంతెంచడం ప్రజలు గమనిస్తున్నారన్నారు.ఇందిరమ్మ రాజ్యం అంటూ ఉన్న ఇళ్లు తీసేసి కిరాయి ఇళ్లకు పరిమితం చేసి పేదవారిని బాకీల పాలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిజెపి,లకు మున్సిపల్ ఎన్నికల్లో ఓటుతో సమాధానం చెప్పి వారి మోసాలకు బుద్ధి చెప్పాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇజ్జగిరి నారాయణ, దాసరి రమేష్. పందిరి భూమన్న. కొంద గణేష్, అశోక్ స్వామి, జిలాని, మాయారాని, సామ నాగిరెడ్డి, ఆశ పాల్గొన్నారు,

## 96 మద్యం బాటిల్ల స్వాధీనం

**ఎన్నికలలో ప్రభావితం చేసేందుకు మద్యం తరలిస్తున్న ఇద్దరిపై కేసు, వాహనం స్వాధీనం**

**టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు**

**ఆదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 8, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీల సందర్భంగా మద్యం అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని పోలీసులు పట్టుకున్నట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె. నాగరాజు తెలిపారు. రణ దివ్య నగర్కు చెందిన చందాల రవి, అజయ్ అనే వ్యక్తులు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తూ ఓటర్లను ప్రభావితం చేసే ఉద్దేశంతో మద్యం తరలిస్తుండగా పోలీసులు గుర్తించారు. వారి వద్ద నుండి 96 క్వార్టర్ మద్యం బాటిల్స్ (17.280 లీటర్లు) స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ సుమారు రూ.13,440/- గా ఉందని తెలిపారు.అదేవిధంగా మద్యం తరలించడానికి ఉపయోగించిన ఒక బైక్ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారణ కొనసాగుతున్నట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె. నాగరాజు తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





## అ ప్రజాస్వామిక చర్య

**బోథ్, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హై స్కూల్ ప్రాంగణంలో ఉన్న ఏకైక క్రీడా మైదానాన్ని ప్రహరీ గోడ పేరుతో నాశనం చేయడం పూర్తిగా ప్రజా వ్యతిరేక చర్య అని ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు మున్సిఫ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదేనా ప్రజాపాలన అంటే మినీ స్టేడియం నిర్మించి పరారీ కూడా కట్టుకోండి అంటూ ఘాటుగా విమర్శించారు. బోథ్ పట్టణం మొత్తానికి ఇదే ఒక్కటే మైదానం. ఈ మైదానంపై ఆధారపడి వందలాది మంది యువకులు కానిస్టేబుల్, ఆర్మీ, ఇతర పోటీ పరీక్షలకు శారీరకంగా సిద్ధమవుతున్నారు. అలాగే ప్రతిరోజు వ్యాయామం కోసం కూడా వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఈ సమయంలో ప్రహరీ గోడ నిర్మించడం మూలంగా ప్రజలు అనేకంగా ఇబ్బందులను ఎదుర్కొంటారని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత భవిష్యత్తును నాశనం చేయడమే అని తెలిపారు. అలాగే ఇటీవల సీఎం కప్ క్రీడ పోటీలను సైతం ఈ మైదానంలోనే నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నేరడిగొండ ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):** స్థానిక జెడ్పిహెచ్ఎస్ నేరడిగొండ పాఠశాలలో విద్యనభ్యసించిన 2013-14 సంవత్సర విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఈరోజు ఎంతో అద్భుతంగా జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థులు నాటి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. నాడు ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణ, విలువలే నేడు తమ జీవితంలో ఉపయోగపడుతున్నాయని విద్యార్థులు కొనియాడారు. జీవితంలో పాఠశాల విద్య ఎప్పటికీ ప్రత్యేకమే అని ఇంటికి పునాదిలాగ మన జీవితానికి కూడా పాఠశాల విద్య పునాది లాంటిది చెప్పారు.ఉపాధ్యాయులు కూడా నాటి తమ పాఠశాల విశేషాలను, అనుభావాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు జీవితంలో ఇంకా ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకున్నారు. ఉపాధ్యాయులు జగదీశ్వర్ రెడ్డి, లింగన్న, భూమన్న, ఉమాదేవి, నారాయణ గౌడ్,గంగాధర్, యోగానంద స్వామి,ముంతాజ్ ఖాన్,దీప, గంగా సాగరి,రామ, అపర్ణ, అశోక్ మరియు నరేష్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

**బోథ్, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):** సోనాలా మండల కేంద్రంలోని వివేకానంద స్కూల్ ముందుర ఉన్న విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. ఇదివరకే పలుమార్లు విద్యుత్ తీగలు తెగి రోడ్డు పై పడ్డట్లుగా తెలిపారు. మళ్లీ తీగలు తెగి పడే అవకాశం ఉందని తెలిపారు. కావున ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరకక ముందే విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి సరిచేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణే లక్ష్యం

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 8, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో ఆదిలాబాద్ పట్టణంలో జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆ ధ్వర్యంలో సాయుధ పోలీసు సిబ్బందితో కలిసి భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్ట ణం లోని రణ దివ్యా నగర్, గాంధీనగర్, కుర్షిద్ నగర్, తా టిగూడ ప్రాంతాల మీదుగా ఈ ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ, ఎన్నికల నియమ ని బంధనలు ప్రతి ఒక్కరూ తప్ప నిసరిగా పాటించాలని సూచిం చారు. ఓటర్లు ఎలాంటి భ యాందోళనలకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హ క్కును వినియోగించు కో వా లని కోరారు. ఎన్నికలు పూర్తి గా నిష్పక్షపాతంగా నిర్వహించ బడతాయని తెలిపారు. మద్యం, డబ్బు, బహుమతులు వంటి ప్రలోభాలకు ఎవరూ గురికావద్దని, అలాంటి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని సూచించారు.



సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అసత్య ప్రచారాలు చేయకుండా శాంతి భద్రతలకు సహకరించాలని జిల్లా ఎస్పీ గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం పోలీసు శాఖ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి సిఐలు కె ఫణిదర్,కే నాగరాజు, బిసునీల్ కుమార్, రూరల్ ఎస్ఐ వి విష్ణువర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలను ప్రభావితం చేసేలా మద్యం సరఫరా చేస్తున్న బార్ యజమాని పై కేసు నమోదు

**నిబంధనలకు విరుద్ధంగా బార్ లో 48 క్వార్టర్స్ కొన్న అబ్దుల్ ఫహీం**

**మద్యం ద్వారా ఓటర్లను ప్రభా వితం చేయాలనుకున్న పద కొండో వార్డు అభ్యర్థి పై కేసు నమోదు**

**లేబుల్ చెరిపేసి మద్యం విక్ర యించిన బార్ యజమాని మావల పోలీస్ స్టేషన్ లో ము గ్గురిపై కేసు**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 8, (ప్రజా జ్యోతి):** ఎన్నికలను ప్రభావితం చేసేలా మద్యం సరఫరా చేస్తున్న బార్ యజమాని, బార్ లో మద్యం బాటిళ్ల కొనుగోలు చేసిన వ్యక్తి పై, మద్యం ద్వారా ఓటర్లను ప్రభావితం చేయాలని అనుకు న్న అభ్యర్థి పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆదిలాబాద్ పట్టణంలోని మావల పోలీస్ స్టేషన్ పరిధిలో 11 వ వార్డుకు సంబంధించిన అభ్యర్థి అనిల్ ఓటర్లను ప్రభావితం చేసేందు కు పట్టణంలోని దుర్గా బార్ ద్వారా అబ్దుల్ ఫహీం అనే వ్యక్తితో 48 క్వార్టర్లను కొనుగో లు చేసి తరలిస్తుండగా మావ ల పోలీస్ స్టేషన్ పరిధిలో ప ట్టు కోవడం జరిగింది అని మా వల పోలీస్ సర్కిల్ ఇన్స్పె క్టర్ కర్రె స్వామి తెలిపారు. ఎన్నిక ల నిబంధనలు ఉల్లంఘించి నందుకు భార్ యజమాని క ల్లెం శ్రీనివాస్, అబ్దుల్ ఫహీం, అభ్యర్థి భర్త అనిల్ ఈ ముగ్గురి పై కేసు నమోదు చేసి విచారి స్తున్నట్టు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మద్యం 8.6 లీటర్లు, విలువ రూ 9120/- లుగా ఉం దని మావల సీఐ కర్రె స్వామి తెలిపారు. మద్యం బాటిల్స్ పై లేబుళ్ళ చెరిపేసి మద్యం విక్ర యించి చీటింగ్ కు పాల్పడి నందుకుగాను అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# బిజెపి నేతల అబద్ధాలు, కాంగ్రె స్ నేతల మోసాలు తో ప్రజల కు తీవ్ర ఇబ్బందులు

**మాజీ మంత్రి జోగు రామన్న**



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 8, (ప్రజా జ్యోతి):** ఎన్నికలప్పుడే వార్డులు గుర్తొ స్తున్నాయని, బిజెపి,కాంగ్రెస్ నాయకులకు, బిజెపి అబద్ధాలు కాంగ్రెస్ మోసాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవా ల్సి వస్తుందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆది వారం మున్సిపల్ ఎన్నికల ప్ర చారంలో భాగంగా మాజీ మం త్రి జోగు రామన్న, సుభాష్ నగ ర్, టీచర్స్ కాలనీ, దస్నాపూర్, తాటి గుడా దుర్గా నగర్,తోపా టు పలు వార్డులలో ప్రచారా న్ని కొనసాగిస్తూ ఓటర్లను కలు స్తూ ముందుకు సాగారు. మం గళ హారతిలో మేళతాళాలతో, ఘన స్వాగతం పలికారు. అ నంతరం జోగు రామన్న మా ట్లాడుతూ యువతకు ఉద్యోగా లు, అవకాశాలు కల్పించే జే ఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్, బీఎస్సీ నర్సింగ్ కాలేజ్, గత ప్రభుత్వం మంజూరు చేసిన ప్పటికీని ఎమ్మెల్యే పాయల శంకర్ విద్యార్థుల భవిష్యత్తు ను పట్టించుకోకుండా తన స్వ లాభం కోసం ఎయిర్పోర్ట్ నిర్మా ణం అంటూ ఎన్నికల స్టంట్ చే యడం జరుగుతుందన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నే ఎయిర్పోర్ట్ నిర్మాణానికి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎంతో కృ షి చేసిందని బిజెపి కేంద్రమం త్రి హన్స్ రాజ్ గంగారాం ని కూడా కలవడం జరిగిందన్నా రు.నిజంగా ఆదిలాబాద్ పై చి త్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో 2500 రూపాయల మహిళల పింఛన్ ల పై అసెంబ్లీ లో ఎందుకు ప్రస్తావించడం లే దని నిలదీశారు. వృద్ధాప్య, వి తంతు, హ్యాండీక్యాప్ పింఛ న్లు, 4000 పెంచుతామని చె ప్పి నేటి వరకు ప్రభుత్వం ఇవ్వ కుండా ఎమ్మెల్యే నిమ్మకు నీరె త్తినట్లు కూర్చోవడం దేనికి నిద ర్శనం అన్నారు. ఇకనైనా కాంగ్రె స్, బిజెపి లో మోసాలకులోను కాకుండా ఆదిలాబాద్ మున్సి పాలిటీలో బి ఆర్ఎస్ పార్టీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరు ఓ టును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో దాసరి రమేష్, ముఖ్య ర ప్రభాకర్, నోముల సంతోష్, సర్ప్ సోంబాయి, గణేష్ యాద వ్, ప్రకాష్, రాజ్యలక్ష్మి వసంత్, రామ్ కుమార్, రాజు, బొజ్జసం తోష్, తాటి లక్ష్మణ్, గజ్జ రాథో డ్, తులసి, వాగ్మారె ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పోచమ్మ మహాలక్ష్మి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహిం చిన భక్తులు

**సిరికొండ, ఫిబ్రవరి 8,( ప్రజా జ్యోతి):** సిరికొండ మహాలక్ష్మి పోచమ్మ ఆలయంలో ఆదివారం అనేక మంది భక్తులు ప్రత్యేక పూజ లు నిర్వహించారు. సిరికొండ మండలం తో పాటు వివిధ మండలాలకి చెందిన భక్తులు, మహిళలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దూప దీ ప నైవేద్యాలను సమ ర్పించా రు. ఈ సందర్భంగా ఉదయం పోచమ్మ మహాలక్ష్మి అమ్మవారి కి ప్రత్యేక అభిషేకం చేసి ధూప దీప నైవేద్యాలను సమర్పించా రు. అనంతరం మొక్కలను తీర్చుకున్నారు. ఆదివారం సిరి కొండ మహాలక్ష్మి పోచమ్మ ఆల యంలో మహిళలు,బోనాలు వేసి అమ్మవారికి ప్రతి సంవత్స రం ఇదే నెలలో తమ ప్రాంతాల నుండి వచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కుకున్న మొక్కులు తీర్చుకుంటామని ఈ సందర్భం గా మహిళా భక్తులుతెలిపారు. మహాలక్ష్మి ఆలయం వద్ద భక్తు లు ఆదివారం అనేక మారు మూల గ్రామాల నుండి వచ్చి తమ మొక్కులు చెల్లించు కు న్నారు.

# పోస్టల్ బ్యాలెట్ కు నేడే ఆఖరు




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 8 ,( ప్రజాజ్యోతి ):** మున్సిపల్ ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం సోమవారం తో ముగుస్తుందని అధికారులు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఈ అవకాశం వినియో గించుకోవాలని సూచించారు. ఈ కేంద్రాలను నిర్మల్ ,భైంసా మున్సిపల్ కార్యాలయల్లో, ఖానాపూర్ ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు .ఎన్నికల విధులు కేటాయించిన ఆర్డర్ కాపీ ,ఎపిక్ కార్డు ,ఫారం 12 విధిగా వెంట తెచ్చుకోవాలని తెలిపారు .

# ఓటు హక్కు వజ్రాయుధం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 8, (ప్రజా జ్యోతి):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటును వినియోగించుకోవాల ని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అ న్నారు. ఆదివారం (రాజంబుఖా) ఓటరు చైతన్య కార్యక్రమంలో భాగంగా స్థానిక కే.ఆర్.కె కాల నీలో భారీ ఓటరు అవగాహన ర్యాలీని నిర్వహించారు. అంత కుముందు కాలనీలో నిర్వహిం చిన అవగాహన ర్యాలీనీ ఆర్డీ ఓ స్రవంతి జెండా ఊపి ప్రారం భించి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ రాజర్షి షా మా ట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓ టు హక్కు అత్యంత శక్తివంత మైనదని, ప్రతి ఒక్కరూ బాధ్య తగా తమ ఓటును వినియో గించుకోవాలని అన్నారు. ము న్సిపల్ ఎన్నికల్లో ఓటింగ్ శా తాన్ని పెంచడమే లక్ష్యంగా ఓ టరు అవగాహన కార్యక్రమా లు నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. అనంతరం కాలనీవాసు లందరితో ఓటు హక్కు విని యోగంపై కలెక్టర్ ప్రతిజ్ఞ చే యించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, డివైఎస్ఓ శ్రీనివాస్, డీపీఆర్ఓ విష్ణు వ ర్ధన్, మెప్మా పిడి రాజు పాల్గొ న్నారు. అలాగే తహసిల్దా ర్లు శ్రీనివాస్, గోవింద్, వేణుగో పా ల్‌తో పాటు ఇతర జిల్లా అధి కారులు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ అభివృద్ధి ప్రధాన ధ్యేయం

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 8, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ అభివృద్ధి తమ ప్రధాన ధ్యేయం అని ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఆదివారం ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పట్టణంలోని వార్డు నం బర్లు 12, 14, 41, 42, 43, న్యూ హౌసింగ్ బోర్డు, టీచర్ కాలనీ, సంజయ్ నగర్ ప్రాం తాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆదిలాబాద్ అభివృద్ధే త మ ప్రధాన లక్ష్యమని పేర్కొ న్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో రూ. 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేసి విద్యా రంగాన్ని బలోపే తం చేశామని తెలిపారు. అదే విధంగా, రిమ్స్ ఆసుపత్రిలో క్రి టికల్ కేర్ యూనిట్ ఏర్పాటు చేసి, కొత్త డాక్టర్ల నియామకా లు పూర్తి చేయడం ద్వారా ప్ర జలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. వార్డు నంబర్ 12లోని ఎన్ హెచ్ బీ ప్రాంతం 170 కాలనీల్లో రూ. 2 కోట్లతో బీటీ రోడ్లు నిర్మిం చామని, ప్రజలకు సౌకర్యవం తమైన రవాణా సదుపాయా లు కల్పించామని చెప్పారు. వార్డు నంబర్ 14లోని పోచమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం ద్వారా ఆధ్యాత్మిక వాతావరణాన్ని మెరు గుపరిచామని తెలిపారు. అలాగే, ఆదిలాబాద్ జిల్లాకు మంజూరైన విమానాశ్రయం (ఎయిర్‌పోర్ట్) వల్ల భవిష్యత్తు



లో ఈ ప్రాంతానికి మెరుగైన ర వా ణా సౌకర్యాలు, ఆర్థిక అభి వృద్ధి సాధ్యమవుతాయని అన్నారు. అర్హులైన పేదలంద రికీ ఇళ్ల పథకాలు, మెరుగైన మౌలిక వసతులు, తాగునీరు, రోడ్లు, విద్యా, వైద్య సదుపా యాలు కల్పించడమే తమ ప్ర భుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మె ల్యే స్పష్టం చేశారు. బీజేపీ ప్ర భుత్వం ఆధ్వర్యంలో ఆది లా బాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల సహకారం అవసరమని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఎంఐఎం తో చీకటి ఒప్పందం



బైంసా, ఆదిలాబాద్ మున్సిప ల్ చైర్మన్ స్థానాలు ఎంఐఎం కు ద క్కేందుకు ప్రయత్నం

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 8, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ స్థానాలను ఎం ఐ ఎం కు కట్టబెట్టేందుకు బిఆర్ఎ స్, కాంగ్రెస్ పార్టీలు విశ్వప్రయ త్నాలు చేస్తున్నాయని, ము ఖ్యంగా బైంసా, ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ పదవులను ఎంఐఎం పార్టీకి కట్టబెట్టేందుకు అంతర్గత, చీకటి ఒప్పందాలు కు దుర్చుకున్నాయని అదిలా బాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించారు. ఆదివారం ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శం కర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణాలు ముని సిపాలిటీలు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి చెందు తున్నాయని ప్రజలే గంటాప థంగా చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు. పట్టణాలు, ము న్సిపాలిటీలు అభివృద్ధి బిజెపి ప్రభుత్వానికే సాధ్యమవుతా యని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల లేమి తో కొట్టు మిట్టాడు తోందని, ని ధులు లేవంటూ స్వయానా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డి పలు కార్యక్ర మాల్లో చెప్పారని ఆయన తెలి పారు. పట్టణ అభివృద్ధి, రాజ కీయ పరిస్థితులు, కేంద్ర ప్రభు త్వ సహకారం, ప్రజా సమస్య లపై కీలక అంశాలను ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆది లాబాద్‌లో బీ ఆర్ఎస్, కాంగ్రె స్ పార్టీలు కుమ్మక్కై ఎంఐఎం పార్టీకి మున్సిపల్ చైర్మన్ పద వి కట్టబెట్టేందుకు ప్ర యత్నిస్తు న్నాయని తీవ్రంగా విమర్శిం చారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ప్రజల విశ్వాసా నికి మోసం చేయడ మేనని అ న్నారు. ఇటీవల ఎం ఐ ఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఆ దిలాబాద్ పర్యటన సందర్భం గా అదిలాబాదులో తాము గె లిస్తే పట్టణం నడీ బొడ్డు నుం డి తీసివేసిన తోపుడు బండ్లు' మళ్లి యథావిధిగా ఉండే వి ధంగా చౌక్ లోకి, దుర్వాసన వెదజల్లుతున్న,పట్టణం బయ టకు తీసుకెళ్లిన స్లాటర్ హౌస్ ను మళ్లీ జనావాసాలకు తీసు కు రావాలని ప్రయత్నిస్తు న్నార ని విమర్శించారు. కేంద్ర ప్రభు త్వ సహకారంతో ఆదిలాబాద్ లో ఆర్ఓబీ (రైల్వే ఓవర్ బ్రిడ్జ్), ఆర్ యూబీ (రైల్వే రోడ్ అండ ర్ బ్రిడ్జ్) పనులకు 104.50 కోట్ల నిధులు మంజూరయ్యా యని, వాటితో ట్రాఫిక్ సమస్య లు శాశ్వతంగా పరిష్కారమ వుతాయని తెలిపారు. పట్ట ణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్య వస్థ, మౌలిక వసతుల అభివృ ద్ధి కోసం రూ. 900 కోట్ల ప్రతి పాదనను కేంద్ర ప్రభుత్వానికి అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద పంపించామని చెప్పారు. ఇ ప్పటికే అమృత్ పథకం కింద తాగునీరు, డ్రైనేజీ, ఇతర మౌ లిక వసతుల అభివృద్ధి పను లు వేగంగా కొనసాగుతున్నా యని పేర్కొన్నారు. ఆదిలాబా ద్‌లో ప్రతిపాదిత విమానాశ్ర యం ఏర్పాటుతో స్థానిక యు వతకు పెద్ద ఎత్తున ఉపాధి అ వకాశాలు కలుగుతాయని, ప ట్టణ అభివృద్ధికి ఇది మైలు రా యిగా నిలుస్తుందని పేర్కొన్నా రు. బీజేపీ ప్రభుత్వం ఆధ్వర్యం లో ఆదిలాబాద్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడ మే తమ లక్ష్యమని, ప్రజల మ ద్ద తుతో అన్ని సమస్యలకు శా శ్వత పరిష్కారం చూపుతామ ని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణా లు అభివృద్ధి చెందాలంటే భార తీయ జనతా పార్టీకి పట్టం క ట్టాలని, మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను అధిక మె జార్టీతో గెలిపించి మున్సి పాలి టీలపై బిజెపి జెండా ఎగిరే వి ధంగా కృషి చేయాలని ఆయ న అభ్యర్థించారు. ఈ సమావే శంలో పలువురు పార్టీ నాయ కులు, కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై వరుస కేసులు

**నిబంధనలు ఉల్లంఘించిన వా రి పై కఠిన చర్యలు**

**పట్టణంలో ఇప్పటివరకు 10 నిబంధనల ఉల్లంఘన కేసులు**

**యువత భవిష్యత్తును దృష్టి లో ఉంచుకొని ప్రవర్తించాలి**

**డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 8, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్ని కల నేపథ్యంలో ఎన్నికల నిబం ధనలు ఉల్లంఘించిన వారిపై వరుసగా కేసులు నమోదు చే సి, కఠిన చర్యలు తీసుకుంటు న్నామని అదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. ఎ న్నికల సమయంలో శాంతి భ ద్రతలకు భంగం కలిగించే, ఓట ర్లను ప్రలోభపెట్టే, రెచ్చగొట్టే చ ర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశా రు. పోస్టర్లు, ఫ్లెక్సీలతో కించ పరిచేలా ప్రవర్తించి, నిబంధన లు ఉల్లంఘించిన నలుగురు అరెస్ట్ చేసినట్లు ఆదిలాబాద్ డి ఎ స్పీ ఎల్ జీవ న్ రెడ్డి స్పష్టం చే శారు. అనుమతి లేకుండా పో స్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్ర జలను ప్రభావితం చేసిన మా మిడాల దశరథ్, నిమ్మల రవీం దర్ రెడ్డి, అరవింద్ కుమార్, రాహుల్ రెడ్డి పై వన్ టౌన్ పో లీసులు కేసు నమోదు చేశారు. నలుగు రిని అరెస్టు చేశారు. ఘటనలో ఉపయోగించిన వా హనాన్ని సీజ్ చేశారు. బి ఎన్ ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎన్నికల సమయంలో అనుమతి లేని ప్రచారం నేరమ ని తెలిపారు. ఇలాంటి చర్యల పై కఠిన చర్యలు కొనసాగు తా యని హె చ్చరించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ రెచ్చగొట్టే పో స్టు లు పెట్టిన ఆదేపు రవిని టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఎఫ్ఎస్‌టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. పోస్టులకు ఉపయోగించిన మొబైల్ ఫోన్ను స్వాధీనం చేసు కున్నారు. అభ్యర్థులను కించ పరిచే పోస్టులు నేరమని తెలి పారు. ద్వేషపూరిత వ్యాఖ్య లు, తప్పుడు ప్రచారం చేసినా చర్యలు తప్పవని పేర్కొన్నా రు. సోషల్ మీడియా దుర్విని యోగంపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. సంజయ్ నగర్ లోని నలవల సుమ వద్ద రూ. 47,740 విలు వగల 50.580 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఎఫ్ ఎస్‌టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మరో ఘట నలో జక్కుల సచిన్ వద్ద 15.6 లీటర్ల మద్యం పట్టుకున్నారు. ఓటర్లను ప్రభావితం చేసేందు కు మద్యం తరలిస్తున్నట్లు గు ర్తించారు. బైక్ స్వాధీనం చేసి కేసు నమోదు చేశారు. ఎన్నిక ల్లో మద్యం పంపిణీపై కఠిన ని ఘా కొనసాగుతుందని తెలిపారు. వన్‌టౌన్ పరిధిలో తనిఖీల్లో 48 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. రూ. 9,120 వి లువగల మద్యం పట్టుకున్నా రు. భూపతి వెంకటేష్, గంటి కళ్ళ ముఖేష్‌లపై కేసు నమో దు చేశారు. మద్యం తరలిస్తు న్న బైక్‌ను సీజ్ చేశారు. ఓటర్ల ను ప్రభావితం చేసే ప్రయత్నం గా గుర్తించారు. ఎన్నికల నిబం ధనలు అతిక్రమిస్తే కఠిన చర్య లు తీసుకుంటామని తెలిపా రు. కుర్షిద్‌నగర్‌లో అభ్యర్థి షాహి దా షేక్‌కు అనుకూలంగా టపా కాయలు పేల్చారు. ఎఫ్ఎస్‌టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. షాహిదా షేక్, సలీం, హర్బాజ్, రియాజ్, గఫార్, మోసిన్ ల పై కేసు నమోదు చే శారు. అనుమతి లేకుండా ర్యా లీలు, టపాకాయలు నిషేధమ ని తెలిపారు. సమయానికి మించి ప్రచారం చేసినా చర్య లు తప్పవని పేర్కొన్నారు. శాం తిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత గ్రంథాలు పంచుతూ ఓట ర్లను ప్రలోభ పెడుతున్న వ్యక్తి పై కేసు నమోదు ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మత గ్రంథాల ను పంచుతూ మత విశ్వాసా న్ని అడ్డుగా పెట్టుకొని ఓటర్లను ప్రలోభం పెడుతున్న 25వ వార్డు అభ్యర్థి బొంపల్లి హనుమాన్ ల పై కేసు నమోదు చేయడం జరిగిందని.

# ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 8, (ప్రజా జ్యోతి):** జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో దంత వైద్య సేవలను మరింత చేరువ చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదివారం స్థానిక మంగళ మూర్తి కన్వెన్షన్ హాల్ లో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (ఐడిఏ) - 2026 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీ కారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలోని గిరిజన ప్రాం తాల్లో దంత వైద్య సేవలను మరింత చేరువ చేయాలని, గత కార్యవర్గం సాధించిన వి జయాలను అభినందిస్తూ, నూ తన కార్యవర్గం కూడా అదే ఉ త్సాహంతో ప్రజలకు సేవ చే యా లని ఆకాంక్షించారు. ము ఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పొ గాకు వినియోగం అధికంగా ఉండటం వల్ల వస్తున్న నోటి క్యాన్సర్ వంటి వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించా ల్సిన అవసరం ఉందన్నారు. "ఆరోగ్య పాఠశాల" కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థుల్లో పొగాకు, మద్యం, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామని, దీనికి ఐడీఏ, ఐఎంఏ, వైద్యులు తమవంతు సహకారం అందించాలని




కోరా రు. ఆశ్రమ పాఠశాలల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాల ని సూచించారు. జిల్లాలో మా తృ మరణాలను తగ్గించడంలో పురోగతి సాధించామని వెల్ల డించారు. కార్డియో-రెస్పిరేటరీ కేసుల వల్ల తలెత్తుతున్న సమ స్యలను పరిష్కరించేందుకు ఐ సీయూ (ఐసీయూ), ఎంఐసీయూ బలోపేతం చేస్తు న్నామని తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు మెమెంటో, శాలువాలతో కలె క్టర్ సత్కరించారు. ఈ కార్యక్ర మంలో డా.డి.ఎన్.స్వామి, డి.చలపతి రావు, నూతన అధ్య క్షులు డా. ఆర్. ఆనంద్, కార్య దర్శి డా. చిన్మయ్ వాజే, వైద్యులు వెంకట్ రెడ్డి, సాయిరాం, ర వీందర్, అమూల్య, ఇతర వై ద్య ప్రముఖులు, పాల్గొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 8, (ప్రజా జ్యోతి):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటును వినియోగించుకోవాల ని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అ న్నారు. ఆదివారం (గ్రాంజుజూ) ఓటరు చైతన్య కార్యక్రమంలో భాగంగా స్థానిక కే.ఆర్.కె కాల నీలో భారీ ఓటరు అవగాహన ర్యాలీని నిర్వహించారు. అంత కుముందు కాలనీలో నిర్వహిం చిన అవగాహన ర్యాలీని ఆర్డీ ఓ స్రవంతి జెండా ఊపి ప్రారం భించి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ రాజర్షి షా మా ట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓ టు హక్కు అత్యంత శక్తివంత మైనదని, ప్రతి ఒక్కరూ బాధ్య తగా తమ ఓటును వినియో గించుకోవాలని అన్నారు. ము న్సిపల్ ఎన్నికల్లో ఓటింగ్ శా తాన్ని పెంచడమే లక్ష్యంగా ఓ టరు అవగాహన కార్యక్రమా లు నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. అనంతరం కాలనీవాసు లందరితో ఓటు హక్కు విని యోగంపై కలెక్టర్ ప్రతిజ్ఞ చే యించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, డిఏఓఎస్ఓ శ్రీనివాస్, డీపీఆర్ఓ విష్ణు వ ర్ధన్, మెప్మా పిడి రాజు పాల్గొ న్నారు. అలాగే తహసిల్దా ర్లు శ్రీనివాస్, గోవింద్, వేణుగో పా ల్తో పాటు ఇతర జిల్లా అధి కారులు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో పో లింగ్ సరళిని పరిశీలించిన జి ల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 8, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా స్థానిక మున్సిపల్ కా ర్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ కొనసా గుతున్న పోలింగ్ ప్రక్రియను క్షు ణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది, ఇతర శాఖల ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించు కుం టున్న తీరును పర్యవేక్షించారు. అనంతరం అధికారులతో కలెక్ట ర్ మాట్లాడుతూ, పోలింగ్ ప్రక్రి య పారదర్శకంగా, నిబంధన ల ప్రకారం సాగాలని ఆదేశిం చారు. ఓటు హక్కు వినియో గించుకునేందుకు వచ్చే సిబ్బం దికి ఎలాంటి ఇబ్బందులు కల గకుండా చూడాలని సూచించా రు. బ్యాలెట్ పేపర్ల భద్రత విష యంలో అత్యంత జాగ్రత్తలు పాటించాలని, ఓటింగ్ పూర్తైన తర్వాత వాటిని నిబంధనల మేరకు భద్రపరచాలని సిబ్బం దికి దిశానిర్దేశం చేశారు.



## అభివృద్ధి కోసం బిజెపి ని గెలి పించాలి

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాదవ్ రావు ఆమ్టే**

**ఆదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 8, (ప్రజా జ్యోతి):** పట్టణ అభివృద్ధి కోసం బిజెపి అభ్యర్థులను గెలిపించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరావు ఆంటే అన్నారు. 13 వ వార్డ్ సుభాష్ నగర్ లో బిజెపి అభ్యర్థి తక్కల్ల రాణి గెలుపుకై జిల్లా ప్రధాన కార్యద ర్శి, ఆవార్డు ప్రభారి మాధవ్ రావ్ ఆమ్టే అక్కడి ఓటరుల తో సమావేశం ఏర్పాటు చేశా రు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బిజెపిని అత్య ధిక ఓట్ల మెజార్టీతో గెలిపించా లని కోరడం జరిగింద ఈ ప్రచా రంలో అభ్యర్థి తక్కాల రాణి సత్యప్రకాష్ మరియు స్థానిక నాయకులు కార్తిక్ మరియు కార్యకర్తలు అధికసంఖ్యలో పలుగొన్నారు.

## ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 8, (ప్రజా జ్యోతి):** జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో దంత వైద్య సేవలను మరింత చేరువ చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదివారం స్థానిక మంగళ మూర్తి కన్వెన్షన్ హాల్ లో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (ఐడిఏ) - 202 6 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ము ఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో దంత వైద్య సేవల ను మరింత చేరువ చేయాలని, గత కార్యవర్గం సాధించిన విజ యాలను అభినందిస్తూ, నూత న కార్యవర్గం కూడా అదే ఉ త్సాహంతో ప్రజలకు సేవ చే యాలని ఆకాంక్షించారు. ము ఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పొ గాకు వినియోగం అధికంగా ఉండటం వల్ల వస్తున్న నోటి క్యాన్సర్ వంటి వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించా ల్సిన అవసరం ఉందన్నారు. "ఆరోగ్య పాఠశాల" కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థుల్లో పొగాకు, మద్యం, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన క ల్పిస్తున్నామని, దీనికి ఐడీఏ (ఐడిఎ), ఐఎంఏ (ఐఎంఎ) వై ద్యులు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఆశ్రమ పాఠశాలల్లో ప్రత్యేక వైద్య శిబి రాలు నిర్వహించాలని సూచిం చారు. జిల్లాలో మాతృమర ణాలను తగ్గించడంలో పురోగ తి సాధించామని వెల్లడించారు.

## ఎన్నికల ప్రచార సమయం నేటి సాయంత్రం 5 గంటల వరకే నిబంధన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**స్థానికేతరులు జిల్లాలో ఉండరాదు**

**జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల**




**ఖానాపూర్ ఫిబ్రవరి 8( ప్రజా జ్యోతి ):** జిల్లాలో నేటి సాయంత్రం 5 గంటలకు ప్రచార సమయం ముగిసిపోతుందని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ప్రకటనలో తెలిపారు నిర్మల్ జిల్లాలోని నిర్మల్, బైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీలకు ఎన్నికలు ఈనెల 11న జరగనున్న దృశ్య సోమవారం సాయంత్రం 5 గంటల వరకు ప్రచారం ముగిసి పోతుందని అన్నారు నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా 5 తదుపరి ప్రచారం కొనసాగించినట్లయితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు కేసులు నమోదు అయినట్లయితే అభ్యర్థిత్వం కూడా కోల్పోయే అవకాశం ఉందని అన్నారు ప్రచార సమయం ముగింపు అనంతరం స్థానికేతర్లు జిల్లాలో ఉండరాదని ఎస్పీ జానకి షర్మిల అన్నారు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ చట్టం నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని దీనికి గట్టి నిఘా పోలీస్ శాఖ తో పాటు ఎన్నికల కమిషన్ సైతం వేసిందని దీన్ని గమనించి పోటీలో ఉన్న అభ్యర్థులతో పాటు మద్దతుదారులు ఇతరులు చట్టాన్ని ఉల్లంఘించకుండా మెలగాలని ఎస్పీ జానకి షర్మిల ఆదేశించారు ఎన్నికల సందర్భంగా భారీ బందోబస్తు మూడు మున్సిపాలిటీల పరిధిలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు

**ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి**

ఫిబ్రవరి 11న జరగనున్న జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా భయాందోళన లేకుండా వినియోగించు కోవాలని ఎస్పీ జానకి షర్మిల ఓటర్లను కోరారు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు భయాందోళన హెచ్చరికలు వచ్చిన పోలీసులను సంప్రదించాలని" ప్రజా జ్యోతి"తో ఎస్పీ జానకి షర్మిల వివరించారు

## తిర్పల్లి శ్రీ సీతారామ చంద్ర స్వామిని దర్శించుకుని పూజ లు చేసిన జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 8, (ప్రజా జ్యోతి):** ఆదివారం స్థానిక తిర్పెల్లి లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవ స్థానం 25 వసంతాలు పూర్తి చే సుకున్న సందర్భంగా రజతోత్స వ వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చి స్వామివారిని జిల్లా కలెక్టర్ దర్శించుకున్నారు. జిల్లా కలెక్ట ర్ రాజర్షిషా. ఆలయానికి విచ్చే సిన జిల్లా కలెక్టర్ కు అర్చకు లు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణ కుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన గర్భాలయంలోని సీతారామ ల క్ష్మణులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించి స్వా మివారి తీర్థప్రసాదాలను అం దజేశారు. ఈ కార్యక్రమంలో ఆ లయ కమిటీ సభ్యులు సంతో ష్, జోషి, అర్చకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

